సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
సోమవారం 9, డిసెంబర్ 2024 8 పేజీలు




## తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో ప్రజల మనోభావాలకు దెబ్బ



- విగ్రహాలపై కాదు ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి
- ప్రజాధనాన్ని వృథా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మను లేకుండా చేస్తారా..!?
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆగ్రహం

2లో






## సెంట్రల్ పార్కులో... అసలేం జరుగుతోంది..?

- పడకేసిన పర్యవేక్షణ
- నిద్రిస్తున్న నిఘా వ్యవస్థ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- ప్రకృతి రమణీయత... స్వచ్ఛమైన గాలి... ఆహ్లాదకరమైన వాతావరణం... ఇది సెంట్రల్ పార్క్. అద్భుతంగా రూపాంతరం చెందుకున్న ఈ ప్రాంతం ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఇష్టం. పట్టణ నాగరికతకు అలవాటు పడిన కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు... ప్రకృతితో మమేకం అయ్యేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రజల సౌకర్యార్థం తీసుకువచ్చిన ఈ సెంట్రల్ పార్క్‌పై ప్రజా ప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు సీత కన్నేశారు. దీంతో ఇది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. 250 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉన్న ఈ అటవీ ప్రాంతం ప్రజల సౌకర్యం కోసం సెంట్రల్ పార్కుగా రూపాంతరం చెందింది. అయితే ఈ పార్కును జిల్లా ప్రజలు సందర్శించడం కుటుంబ సభ్యులతో వంట వార్పు నిర్వహించుకొని అక్కడే సెలవు దినాల్లో గడపడం కొన్నాళ్ళు మాత్రమే జరిగింది. ఆ తరువాత ఇది ప్రేమికులకు, వివాహేతర సంబంధాలు కొనసాగించే వారికి "ఒక షెల్టర్ జోన్" గా మారడమే ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది.అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇక్కడ విచ్చలవిడిగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

2వ పేజీలో...

## కాంగ్రెస్ కార్యకర్తలకు శత 'కోటి' వందనాలు

- పొంగులేటి సారథ్యంలో మండల అభివృద్ధి
- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రమణ గెలుపు





ఖమ్మం రూరల్ సూర్య (మేజర్ న్యూస్): కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు నేనున్నానంటూ ముందుకొచ్చే నాయకుడు కోటి రమణ. బిఆర్ఎస్ పాలనలో తనను నమ్మిన కార్యకర్తల కోసం అహర్నిశలు శ్రమించిన నిఖార్సైన కాంగ్రెస్ వాది. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కుంగిపోకుండా కార్యకర్తలకు భరోసానిస్తూనే, యువతను పార్టీ వైపు ఆకర్షింపచేసిన నేర్పరితనం ఈయన సొంతం. నాటి అధికార పార్టీ నాయకుల అరాచకాలకు ఎదురు తిరిగి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న ధైర్య శీలి ఈ కోటి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేసిన కాంగ్రెస్ సైనికుడు ఈ రమణ..

2వ పేజీలో...

## ఏజెన్సీ నిరుపేదల "అపన్న హస్తం" డాక్టర్ హర్షవర్ధన్

- పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి"ని ఆదర్శంగా తీసుకున్న ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ హర్షవర్ధన్
- రూపాయి కే వైద్యమంటూ ఇల్లందులో "ప్రజా వైద్యశాల'ను నెలకొల్పిన ఆదర్శం ఆయనది



2లో



## వీటి గతి ఇంతేనా ..?

వైరా టౌన్(సూర్య న్యూస్) డిసెంబర్ 08 : మండల వ్యాప్తంగా పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు పోలీస్ స్టేషన్,ఎక్సైజ్ శాఖ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి మగ్గుతున్నాయి.పలు కేసుల్లో పోలీసులు అధికారులు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇలా స్వాధీనం చేసుకున్న బైకులు ఆటోలు లారీలు తదితర వాహనాలు సంవత్సరాల తరబడి ఆయా కార్యాలయాల్లోఉంటున్నాయి.

2లో

- పాడైపోతున్నా... పట్టదా?
- ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పు పడుతున్న వైనం
- సకాలంలో వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం

# సెంట్రల్ పార్కులో అసలేం జరుగుతోంది...?

మొదటి పేజీ తరువాయి

జిల్లా కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడం ఈ సెంట్రల్ పార్క్ ఉంది. దీని చుట్టుపక్కల కాలేజీలు ఉండడంతో కొందరు విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలకు డుమ్మా కొట్టి ఇక్కడ సేద తీరుతున్నట్లు తెలుస్తోంది. 250 గజాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంట్రల్ పార్క్ చక్కని ఆహ్లాదకర వాతావరణంలో స్వచ్ఛమైన గాలిని పీల్చుతూ వాకింగ్ వెళ్లే వారికి వారాంతపు సెలవుల్లో కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు దీనిని ఏర్పాటు చేశారు. అయితే ఈ పార్కు వెళ్లాలంటే కేవలం 20 రూపాయల చెల్లిస్తే లోపలికి అనుమతి ఉండడంతో కొందరు దీనిని వేరే రకంగా ఉపయోగించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కాలేజీ విద్యార్థినిలు మొఖాలకు స్కార్ఫులు కట్టుకొని, మాస్కులు ధరించి పార్కు లోపలికి ప్రవేశిస్తున్నారని తెలుస్తోంది. పార్కు ఎంట్రన్స్ లో కొంత విశాల ప్రాంగణం ఉన్నప్పటికీ అర కిలోమీటర్ దూరం వెళ్లేసరికి గుబురుగా, ఏపుగా పెరిగిన చెట్లు ఉండడంతో ఇది ప్రేమికులకు అడ్డాగా మారుతున్నట్లు తెలుస్తోంది. ఈ సెంట్రల్ పార్క్ నుంచి కొత్త కొత్త దారులను వెతుక్కుంటూ అక్కడ ప్రేమికులు సేద తీరేందుకు కుర్చీ పాటు ఆకులు, చున్నిలతో తాత్కాలికంగా నిద్రించేలా ఏర్పాట్లు చేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. సెంట్రల్ పార్క్ ఆవరణలో క్షుణ్ణంగా పరిశీలిస్తే సిగరెట్ ప్యాకెట్లు, కండోమ్ కవర్లు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. కొంతమంది తమ సౌకర్యం కోసం బ్యాగుల్లో దుప్పట్లను సైతం తీసుకొని వచ్చి ఇక్కడ సరస సల్లాపాల్లో మునిగితేలుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ సెంట్రల్ పార్క్ వ్యవహారంపై విమర్శలు రావడంతో పాటు పోలీసుల నాకాబంది ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున డిమాండ్ వ్యక్తం అయింది. అందుకు అనుగుణంగానే కొన్ని అడుగులు ముందుకు పడ్డప్పటికీ మళ్లీ ఏమైందో తెలియదు గానీ వెనక్కు తగ్గినట్లు తెలుస్తోంది. ఇంత విశాలమైన సెంట్రల్ పార్క్ లో కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ కూడా ఎప్పటినుంచో ఉంది. ఇప్పటికిప్పుడు పెద్ద ప్రమాదం ఏమి జరగనప్పటికీ ఇలా విద్యార్థిని విద్యార్థులను డబ్బులకు కక్కుర్తి పడి లోపలికి అనుమతించడం ప్రారంభిస్తే ఇబ్బందులు తప్పవని పలువురు పేర్కొంటున్నారు. సెంట్రల్ పార్క్ విస్తీర్ణం అంతా పకడ్బందీగా గతంలో ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినప్పటికీ కొందరు ప్రబుద్ధులు వాటిని తొలగించుకొని లోపటికి వెళ్లి మద్యం సేవిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరి కొంతమంది కాలేజీ విద్యార్థులు యూనిఫాం వేసుకుని సెంట్రల్ పార్క్ లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. వీరు వెళ్లిన కొద్దిసేపటికే కొంతమంది యువకులు కూడా లోపలికి వెళ్తున్నారని స్థానికులు చెప్తున్నారు

### పోలీసులు ఒక కన్నేయాల్సిందే..

సెంట్రల్ పార్క్ లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను నివారించాలంటే కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. పార్కులో ఉండే సిబ్బంది లోపలకి వెళ్లే వారి పూర్తి వివరాలను, ఫోన్ నెంబర్ను నమోదు చేసుకోవాల్సి ఉంది. అంతేకాకుండా సెంట్రల్ పార్క్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి దగ్గరిలోని పోలీస్ స్టేషన్ కు, డిఎస్పి కార్యాలయానికి, ఎస్పీ కార్యాలయానికి అనుసంధానం చేయాలి. సెంటర్ పార్క్ చుట్టూత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్కడికి వచ్చే వారికి తెలిసే విధంగా నోటీసు బోర్డులను సైతం ఏర్పాటు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇలా జరిగితేనే వక్రబుద్ధితో వచ్చి వెళ్లే వారి ఆట కట్టించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక్కడ ఏం చేసినా ఎవరికీ తెలియదనుకునే వారి వల్లే ఈ సమస్యలు వస్తున్నాయి. అలా కాకుండా పార్క్ సిబ్బంది కూడా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటే తప్ప ఇక్కడ జరిగే అసాంఘిక కార్యకరిపాలకు అడ్డుకట్ట వేయవచ్చని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా పోలీసులు సైతం తరచూ ఈ సెంట్రల్ పార్కును ఆకస్మికంగా తనిఖీ చేయడం, ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు తెలియజేసేలా ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేయడం వల్ల కొంతమేరకు వీటిని నివారించవచ్చు. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యులతో వచ్చే వారికి వెసులుబాటు ఉంటుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# కాంగ్రెస్ కార్యకర్తలకు శత'కోటి' వందనాలు









మొదటి పేజీ తరువాయి

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పొన్నేకల్ గ్రామపంచాయతీకి చెందిన కోటి రమణ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త. పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లోను పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం విశేషంగా కృషి చేశాడు. మండల వ్యాప్తంగా పర్యటిస్తూ, యువతను చైతన్య పరుస్తూ పార్టీ పట్ల వారిని ఆకర్షితులను చేస్తూ గెలుపు బాటలు వేశాడు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతకు ఏం చేస్తారో చెబుతూ, వారి సందేహాలను నివృత్తి చేస్తూ పార్టీ గెలుపులో వారు భాగస్వామ్యులయ్యేలా ఆయన చేసిన కృషి మరువలేనిది. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన వాగ్దానాలు మరచిపోకుండా, మంత్రి పొంగులేటి ఆశీస్సులతో మండల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు.

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపు

జాతీయ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ అనేది చాలా కీలకం. గత నెలలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రమణ 1053 ఓట్లు తెచ్చుకొని ఘనవిజయం సాధించారు. ఈ విజయం యువతలో రమణకు ఉన్న క్రేజ్ ను తెలియజేస్తుంది. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టాల్లో పాలుపంచుకునే రమణ విజయంతో యూత్ కాంగ్రెస్ శ్రేణులు మండల వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నాయి.










# తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో ప్రజల మనోభావాలకు దెబ్బ



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో ఉద్యమాల ఊపిరిగా సాగిన తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలకు దెబ్బ తీసినట్టేనని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందరవహంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని, విగ్రహాలపై కాదని హితవు పలికారు. విగ్రహాల మార్పుతో అనవసరంగా ప్రజాధనాన్ని ప్రభుత్వం వృథా చేస్తున్నదని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మను లేకుండా చేస్తారా..!? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాల రూపకల్పనలో మార్పులు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానా అనవసరంగా ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. విగ్రహాలను మార్చడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని, రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పే అనేక అంశాలు ఇందులో కనిపించడం లేదన్నారు. కొత్త విగ్రహం కిరీటంతో సహా అసలు డిజైన్లో ఉన్న అనేక కీలక లక్షణాలు లేవని, తెలంగాణ ఆత్మగౌరవానికి, స్వయం పాలనకు ప్రతీక అయిన కిరీటం తొలగించారని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే సంప్రదాయ పూల పండుగ బతుకమ్మను లేకుండా చేశారన్నారు. తెలంగాణ ప్రజలకు భావోద్వేగ, సాంస్కృతిక సున్నితత్వం కలిగించే విగ్రహంలో చేసిన మార్పులను రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం తయారీకి ప్రొఫెసర్ జయశంకర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వంటి దిగ్గజాలు సహకరించారని గుర్తు చేశారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, ఇది వివాదాన్ని మరింత పెంచుతుందని హెచ్చరించారు. ఈ విగ్రహాన్ని ఎంతో గౌరవంగా ఉంచుకునే తెలంగాణ ప్రజల మనోభావాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, ఈ చిహ్నానికి అనవసరమైన మార్పులు జరగకుండా చూడాలని కోరారు. 2006లో ఉద్యమ సమయంలో అన్ని పార్టీలుగా జేఏసీగా ఉన్న నాడే రూపకల్పన చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మార్పు చేయడం సొంత ప్రయోజనాల కోసం కొందరు మెప్పుకోసం ఇలా చేయడం తగిన చర్య కాదని పాత విగ్రహం నే కొనసాగించాలని డిమాండ్ చేసారు.

# సోనియమ్మ జన్మదిన వేడుకల ఆహ్వానం



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-** నేడు ఏఐసీసీ అగ్రనేత తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా. ఉదయం 9 గంటలకు పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# వీటి గతి ఇంతేనా?

వాహనాలను ఎలా విడిపించుకోవాలో యజమానులకు తెలియకవాటిని వదిలేసుకుంటున్నారు. దీంతో వాహనాల తుప్పు పట్టి శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా వేలం నిర్వహించకపోవడంతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గిపోతుంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు వేలం నిర్వహించి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని పలువురు కోరుతున్నారు.



# నేడు ప్రజావాణి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** కలెక్టరేట్లో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పోటు ప్రసాద్ సంస్మరణ సభలో పాల్గొన్న సిపిఐ నాయకులు




జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల గుండెపోటుతో మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఖమ్మంలో నిర్వహించారు. సంస్మరణ సభకు జూలూరుపాడు మండల సిపిఐ నాయకులు హాజరై పోటు ప్రసాద్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం వారి కుమారుడు సాత్విక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, మండల సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా, జాగర్లమూడి రంజిత్, పాలెపు ప్రభాకర్,డాక్టర్ వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్రం, షేక్ బుడేన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం బాబులు

### మత్తులో పంట పొలాలలోబాటిల్స్ పలకకొట్టి గాజు పెంకులు

### పోలీస్ అధికారులు పెట్రోలింగ్ నిర్వహించాలి



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలో వరి కోతలు ప్రారంభం కావడంతో అనేక ప్రాంతాలలో ప్రధాన రహదారుల పక్కన పంట పొలాలలో బహిరంగంగా రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ మత్తులో మొండికుంటలో ఉన్నటువంటి కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో పంట పొలాలలో మద్యం సేవిస్తున్నారు. తాగిన మత్తులో బీరు, క్వార్టర్, బీజర్ బాటిల్స్ వారి ఇష్టానుసారంగా పలక కొట్టి పంట పొలాలలో వెదజల్లారు. ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు కలిగి ఉండడంతో మైనర్ బాలలు, యువత మద్యానికి బానిసై పెడదారి పడుతూ కుటుంబాలే రోడ్డున పడేస్తున్న తల్లిదండ్రుల ఘోష ఒక ప్రక్కన, తాగిన మైకంలో వారి ఆనందానికి అవధులు లేకపోవడంతో పంట పొలాలలో గాజు సీసాలను పలక కొట్టి పై చాదిక ఆనందం పొందుతున్నారు. దీనివల్ల రైతు తమ పొలాలలో దుక్కి దున్నాలి అన్న, దమ్ము చేయాలి అన్న, ట్రాక్టర్లను ఉపయోగించాల్సిందే, అంతేకాకుండా ప్రధానంగా బురదలో వరి నాటు వేసేటప్పుడు గాజు పెంకులువల్ల కూలీలకు రైతులకు కాళ్లకు గాయాలు, తెగిపోవడంతో రక్తస్రావంతో పాటుప్రమాదం సంభవిస్తుంది. రాత్రి వేళల్లో మద్యం సేవించే ప్రాంతాలలు కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్, బీసీ కొత్తూరు, మొండికుంట ముత్యాలమ్మ గుడి, మల్లెలమడుగు జిల్లా పరిషత్ పాఠశాల, మొండి కుంట మల్లెలమడుగు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆయా ప్రాంతాలతో మండలంలో అనేక ప్రాంతాలలో పోలీస్ శాఖ వారు పెట్రోలింగ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు తెలియచేస్తున్నారు.

## క్రీడా మైదానానికి భూమి కేటాయించాలి

### ఎమ్మెల్యే కి వినత పత్రం అందజేసిన యువత



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో అశ్వాపురం మండలం గొందిగూడెం ఉమ్మడి 4 గ్రామపంచాయితీ పరిధిలో యువత బీడు భూమిగా ఉన్నటువంటి క్రీడా మైదానానికికేటాయించాలని క్రీడాకారులు వినతి పత్రం అందజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం గొందిగూడెం గ్రామపంచాయితీలలో పార్కు కొరకు అధికారులు 5 ఎకరాలు భూమిని క్రీడామైదానంగా కేటాయించారని, కావున ఆ స్థలాన్ని సదరు అధికారులు పరిశీలించి క్రీడా స్థలాన్ని అప్పగించాలని వారు తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులకు ఆదేశిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గొందిగూడెం మాజీ సర్పంచ్ ,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన మిరియాల రంగయ్య



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన జీఎం వీసం కృష్ణయ్య ను ఏఐటియుసి కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఐటియుసి వివిధ మైన్స్ డిపార్ట్మెంట్ డెలిగేట్స్ కాంట్రాక్టు వర్కర్స్ కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య,పలు అంశాలపై జీఎంతో చర్చించారు నూతన జెకె ఓసి ప్రాజెక్టును త్వరగతిన ప్రారంభించాలని,బొగ్గు తీసే పనులు ప్రైవేటు వారితో కాకుండా సింగరేణి ద్వారా పనులు చేపట్టాలని, ఇల్లందు మనుగడకు కృషి చేయాలని కోరారు. నూతన ఓసి నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలని, నూతన ఇండ్లు నిర్మించుకోవడానికి ప్లాట్లు ఇవ్వాలని, ఆర్, ఆర్ సక్రమంగా అందరికీ అందేలా కృషి చేయాలని కోరారు. ఇల్లందు ఏరియాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. జీఎం సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. త్వరగతిన అన్ని సమస్యలు పరిష్కరించుటకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం,బ్రాంచి సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,క్లర్కల్ స్టాఫ్ నాయకులు షెక్ ముస్తఫా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు లచ్చిరామ్, పి యుగేందర్, నూనె శ్రీనివాస్,బొల్లేద్దుల శ్రీనివాస్, చిక్కాశ్రీనివాస్ ,తిరుమల రావు ,సిద్దార్థ్ ,పాపారావు,బానొత్ బాలాజీ, దాట్ల శ్రీకాంత్ ,మోషిన్ అహ్మద్ ,చాంద్ పాష ,జక్కుల శ్రీనివాస్ ,భూషమమ్ ,షబ్బీర్,తిరుపతి,బట్టురవి ,మోగారాజ్ ,అనీతసిస్టర్ ,చెరుకు సారయ్య, అబ్దుల్ గఫార్ ,కాంట్రాక్టు వర్కర్స్ కనకతార, ఎం శ్రీనివాస్ ,తరున్ పాసి ,రవిశంకర్, దాట్ల సుమన్ ,శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

### పలు సమస్యలు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిన నాయకులు

### సానుకూలంగా స్పందించి త్వరలోనే మండలంలో పర్యటిస్తానన్న మంత్రి

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మాలోత్ బోజ్యా నాయక్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి స్పందించి త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరిస్తానని. అలాగే మండలంలో సహచర మంత్రులతో కలిసి పర్యటిస్తానని మండల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి బెండలపాడు బ్యాంబో క్లస్టర్ లో వెదురుతో తయారు చేసిన లైటింగ్ స్టాండ్ ను ఆయనకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, మంగయ్య, భానోత్ రాముడు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మండల పరిధిలో సమితి సింగారం, పీవీ కాలనీ, శేషగిరి నగర్ ప్రాంతాలలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. సమితి సింగారం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకులు మంగి వీరయ్య, అనారోగ్య సమస్య పివి కాలనీలో గుండెపోటుతో మరణించిన రుద్రాల కృష్ణ, శేషగిరి నగర్ లో అనారోగ్యంతో మృతి చెందిన ఈదుల అంజయ్య కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్‌ను అశ్వాపురం మండలంలోనే ఏర్పాటు చెయ్యాలి : మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి



అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)– నవోదయ పాఠశాల గతంలో పరిశీలించిన ప్రాంతంలోని నవోదయ స్కూల్ ను నిర్మించాలని మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ స్కూల్ కొరకు గత తెలంగాణ ప్రభుత్వం కాలంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు చొరవ తో ఏజెన్సీ ప్రాంతానికి ప్రభుత్వ భూమి వున్న అశ్వాపురం మండలం లో ప్రభుత్వ భూమి 30 ఎకరములు ను అప్పటి కలెక్టర్ నవోదయ స్కూల్ కు కేటాయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. అలాగే నవోదయ స్కూల్ ప్రదేశానికి రూ 1,50 కోట్ల తో బి టి రోడ్డు శాంక్షన్ చేసి టెండర్లు కూడా అయిపోయాయని, కావున ఈ నవోదయ స్కూల్ ను వేరే మండలానికి తరలించకుండా గత లో సీతారామ పంప్ హౌస్ దగ్గర ప్రభుత్వ భూమి 50ఎకరాలలో పాల్ టెక్నిక్ కాలేజీ కి స్థలం కేటాయిస్తే ఆ కాలేజీ ని కృష్ణసాగర్ కు తరలించారన్నారు. గత ప్రభుత్వం లో అశ్వాపురం మండలానికి నవోదయ,పాల్ టెక్నిక్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే ఈ ప్రభుత్వం లో ఆ సంస్థలు వేరే మండలానికి తరలి వెళ్లడం మండల ప్రజల దురదృష్టకరమన్నారు. స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకుని బిజీ కొత్తూరు సమీపంలో మంజూరైనటువంటి భూమిలోనే నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## ఈనెల 13 చలోఅసెంబ్లీ జయప్రదం చేయండి : యాకుబు షావలి



ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 13న చలో అసెంబ్లీని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు జయప్రదంచేయాలని టి యు సి ఐ పిలుపు ఇస్తుందని సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు యాకూబ్ షావలి కోరారు. ఆదివారం సింగరేణి జె కె సివిల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుల మస్టర్ ల అడ్డా వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి మాట్లాడుతూ సింగరేణిలో ఇంకెంతకాలం కార్మికుల శ్రమ దోపిడి అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో కార్మిక శాఖకు మంత్రి లేరని,కార్మిక చట్టాలు అమలు కు నోచుకోవడంలేదని అన్నారు.బొగ్గు పరిశ్రమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్నదని,యదేచ్చగా కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతున్నదని ఈ దోపిడి ఇంకెంతకాలం అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో సంవత్సర కాలం నుండి కార్మిక శాఖకు మంత్రి లేకపోవడంతో సింగరేణి యాజమాన్యం చట్టాలను బేఖాతరు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకొచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నదని కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం న్యాయం చేయడం లేదన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుదల నిర్ణయం ఈ అసెంబ్లీ సమావేశాలలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల 13వ తారీకు చలో అసెంబ్లీ పిలుపుకు కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని తమ వేతనాలు పెంచుకునేందుకు ప్రభుత్వ మీద ఒత్తిడి తెచ్చేందుకు సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు చలో అసెంబ్లీకి తరలిరావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, గాదె రాజేశ్వరి, భూక్య విజయ చారి ,లింగమూర్తి, తరుణ్, మంజు, ప్రణయ్, మల్లికా, సైదా, లలిత్ కుమార్, లక్ష్మణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ నిరుపేదల "అపన్న హస్తం" డాక్టర్ హర్షవర్ధన్

### పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి"ని ఆదర్శంగా తీసుకున్న పముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ హర్షవర్ధన్

### రూపాయి కే వైద్యమంటూ ఇల్లందులో "ప్రజా వైద్యశాల'ను నెలకొల్పిన ఆదర్శం ఆయనది



డాక్టర్ హర్షవర్ధన్

**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** నెల్లూరు జిల్లాకు చెందిన రామ్మోహన్రావు సౌమ్య దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో మొదటి సంతానమైన హర్షవర్ధన్ 2015 లో ఎంబిబిఎస్ ,2019లో ఆర్థోపెడిక్ విద్య ను అభ్యసించిన హర్షవర్ధన్ మొదటిసారిగా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆర్తోపెడిక్ వైద్యులు గా ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు.ఇల్లందు ఏజెన్సీ ఏరియా నిరుపేదల "అపన్న హస్తం"గా ఒకరూపాయి కే వైద్యం అంటూ నెల్లూరులోని"పుచ్చలపల్లి సుందరయ్య" సోదరుడు "డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్ర రెడ్డి" 'ప్రజా వైద్యశాల"ను ఆదర్శంగా తీసుకొని ఇల్లందు పట్టణం లో మొదటిసారిగా 50 పడకల"ప్రజా వైద్యశాల'ను నెలకొల్పిన అభ్యుదయ భావాల ఆదర్శవంతుడు. ఆయనే ప్రముఖ డాక్టర్ ఆర్తో పెడిక్ గాలి హర్షవర్ధన్. హర్షవర్ధన్ అర్ధాంగి ప్రముఖ స్పెషలిస్ట్ ఈఎన్టీ డాక్టర్ రవి తేజస్విని ఇద్దరు భార్యాభర్తలు ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్లోనే డాక్టర్స్ గా ఉద్యోగం చేస్తూ మొదటగా ఇల్లందులోని అంబజార్లో చిన్న పాటి మూడు గదులను అద్దెకు తీసుకుని ఉచిత ప్రజా వైద్యశాలను నెలకొల్పారు. ప్రజల నుండి మంచి అభిమానం పొందారు. కాళ్ల వాపు, నొప్పి ఫ్రాక్చర్ సర్జరీ తదితర వైద్యానికి పేద, నిరుపేద ,మధ్యతరగతి, శ్రీమంతుడు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఉచితంగానే వైద్యం చేస్తున్నారు. తాను చదువుకునే రోజుల్లో కమ్యూనిస్టు మహాయోధుడు త్యాగధనుడు ఆదర్శవంతుడు అయిన పుచ్చలపల్లి సుందరయ్య తమ్ముడు పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి నెల్లూరులో ప్రజా వైద్యశాల నెలకొల్పి వైద్యం చేస్తుండటం చూసి తాను సైతం డాక్టర్ అయితే ఈ విధంగానే ప్రజా వైద్యశాల నెలకొల్పి ఉచితంగా వైద్యం చేస్తానని మనసులో తలచుకున్న ఆయన.అదే విధంగా నిజంగానే ఇలా వైద్యులు గా పెద్ద అయ్యాక మనసులో తలచుకున్న ఆలోచనను నిజం చేస్తూ ప్రస్తుతం వున్న మూడు గదుల హాస్పిటల్ ని అప్ గ్రేడ్ చేస్తూ "కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా పాత బస్టాండ్ సెంటర్లో లో పెద్ద ఎత్తున 50 పడకల ప్రజా వైద్యశాలను నెల కోల్పోడం నిజంగా ఇల్లెందు ఏజెన్సీ ప్రజల అదృష్టంగా భావిస్తున్నారటంలో అతిశయోక్తి లేదు. సర్జరీ కోసం వస్తున్న పేషెంట్లను ఖమ్మం తీసుకెళ్లి తనే సర్జరీ చేసి ఇల్లందు ప్రజా వైద్యశాలలో ఇన్ పేషెంట్గా చేర్చుకొని వైద్యం చేస్తూ గాయం మాని త్వరితగతిన నడిచే విధంగా కృషి చేస్తుండటం ఆయనకు వైద్యం పట్ల ఉన్న నిబద్ధతకు తార్కానంగా చెప్పుకోవచ్చు. కాలు విరిగిన ఫ్రాక్చర్ అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ ఆర్థోపెడిక్ ఆసుపత్రి డాక్టర్ వద్దకు వెళ్లిన తక్కువల తక్కువ ఫీజు రూ 300 ల కంటే తక్కువ తీసుకునే డాక్టరే ఉండరు. అట్లాంటి పరిస్థితుల్లో ఎక్కువ జనాభా లేని మారుమూల ఏజెన్సీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఇల్లందులో కార్పొరేట్ స్థాయిలో ప్రైవేటుగా ప్రజా వైద్యశాలను నెలకొల్పి ఉచితంగా వైద్యం చేయడం ఆయన ఆదర్శభావాలకు వైద్య సేవలకు సెల్యూట్ చెప్పవలసిందే.నెల్లూరులో హై స్కూల్ విద్యను అభ్యసించి విజయవాడ శ్రీచైతన్యలో ఇంటర్ చదివారు. నారాయణ కాలేజీలో ఎం బిబిఎస్, ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో ఎమ్మెఎస్, ఆర్తోపెడిక్ విద్యను అభ్యసించిన ప్రముఖ ఆర్తో పెడిక్ గాలి హర్షవర్ధన్ అతని భార్య రవి తేజస్వి ఇఎన్టి గా ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో ఉద్యోగం చేస్తూ ఇల్లందులో రూపాయి కే వైద్యం అంటూ ప్రజా వైద్యశాలను నెల కోల్పారు. ఇల్లందులో 50 పడకల కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిని నెలకొల్పడంలో ఉద్దేశం ఆ ం ో గ ్ య ( శ్రీ ని సాధించడమేనని దీంతో సర్జరీని నిరుపేద ఏజెన్సీ ప్రజలకు మందులు బెడ్డుతో సహా ఉచితంగానే వైద్యం చేసే వీలు కలుగుతుందని హర్షవర్ధన్ "సూర్య" దినపత్రిక ప్రతినిధికి తెలిపారు. ఇప్పటికే ఏజెన్సీ నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందులో మెరుగైన వైద్యం అందించడంలో అగమ్య గోచరంగా ఉన్న పరిస్థితుల్లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిని నెలకొల్పబడడంతో ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కేంద్రాలకు మెరుగైన వైద్యం కోసం బాధితులు వెళ్ళే పరిస్థితి లేకుండా ఆర్థిక వెసులుబాటు కలగడంతో రోగులు ఊపిరి పీల్చుకుంటున్నారు.కార్పోరేట్ స్థాయిలో ఉన్న ఇంతటి ప్రజా ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అమలుచేస్తున్న "ఆరోగ్యశ్రీ పధకం" ఎం ప్యానెల్ కు మంజూరు అయ్యేవిధంగా డాక్టర్ హర్షవర్ధన్ చేసే కృషి సఫలం కావాలని భగవంతుని ఆశీస్సులు తనకు అందుతాయని అందాలని ఆశిద్దాం.


రవి తేజస్విని



# సమస్యల పరిష్కారం కై చలో హైదరాబాదును జయప్రదం చేయండి : డి .ప్రసాద్




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 13న కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేటికీ ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించ లేదని విమర్శించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ 26వేలు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని, డంపింగ్ యార్డ్ లో పనిచేస్తున్న కార్మికులను తొలగించకుండా పనిలో యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు జటంగి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తొగర సామెల్, రామండ్ల మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత రాష్ట్ర నాయకులు పొగాకు జయరాం అబద్ధపు ప్రకటనలు మానుకోవాలి

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** తెలుగు యువత రాష్ట్ర నాయకులు పొగాకు జయరాం అబద్ధం మాటలు మానుకోవాలని టిడిపి నాయకులు వట్టం నారాయణ దొర ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో పొగాకు జయరాం పర్యటనలు మొదటి నుండి పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో విభేదాలు సృష్టించడానికే ఆయన పర్యటనలు కొనసాగిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గతంలో జానంపేటలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకి వచ్చి విభేదాలు సృష్టించడం జరిగిందన్నారు. తనకున్న నలుగురు అనుచరులను అడ్డం పెట్టుకొని పార్టీ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాకకు వచ్చి కావాలనే ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రకటనలు చేస్తున్నారని ఆయన తెలిపారు. పినపాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ప్రథమ స్థానంలో ఉందన్నారు.రాష్ట్ర నాయకులకు సభ్యత్వాల నమోదు వివరాలను రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన నాయకుడిగా పినపాక నియోజకవర్గం నుండి పోటు రంగారావుకు ఘనత దక్కిందని తెలిపారు. టిడిపి పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం ప్రతిరోజు జరిగే టెలికాన్ఫరెన్స్లో ఈ విషయాన్ని పదేపదే చెబుతున్న విషయం అందరికీ తెలుసు అన్నారు. అయినా,ఇక్కడికి వచ్చి తన అనుచర రాలైన మాధవి లత అందరికంటే అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసినట్లుగా జయరాం ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రకటనలు చేశారని తీవ్రంగా ఖండించారు. ఇటీవల మహబూబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచంద్రరావు సారపాక వచ్చి పోటు రంగారావుని అభినందించడం జరిగిందని గుర్తు చేశారు. జయరాం పర్యటనలు సభ్యత్వాలు నమోదు బలహీనంగా ఉన్న నియోజకవర్గాలలో పర్యటించి కార్యకర్తలను ఉత్తేజపరిచి సభ్యత నమోదును పెంచడానికి ప్రయత్నిస్తే బాగుంటుందన్నారు. అంతేకానీ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో సభ్యత్వాలు ముమ్మరంగా కొనసాగుతున్న పినపాక నియోజకవర్గం వచ్చి వర్గ విభేదాలను సృష్టించడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని వెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి జగదీశ్వరరావు, వాసిరెడ్డి చలపతిరావు, గల్లా నాగభూషణం,కాకర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

### కొత్త పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

### సిపిఐ అధ్వర్యంలో ఘనంగా కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి





**పాల్వంచరూరల్, సూర్య(మేజర్ న్యూస్):** నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు.రైతు సంఘం(ఏఐకేఎస్) మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతిలి సందర్భంగా ఆదివారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాండురంగపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసే నివాళి అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు అనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మల్లించి పార్టీ, ఏఐటియుసి విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపీఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఇరుకులపాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, ఎస్ కే లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

రైతు సంఘం మాజీ జిల్లా సహాయ కార్యదర్శి, సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో ఆదివారం పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు సీపీఐ నాయకులు ఇరుకులపాటి సుధాకర్, కొత్త సురేష్, సతీష్, తదితరులు నివాళులర్పించారు.

సూర్య

సోమవారం 09 డిసెంబర్ 2024

# ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల సర్వే





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలో సర్వే ద్వారా వివరిస్తున్న మండల తహసిల్దార్ పివి రామకృష్ణ తిరుమలాయపాలెం మండలం లో మండల తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంది రమ్మ ఇళ్ల ను బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చే విధానాన్ని గ్రామ గ్రామంలో తిరిగి ఎవరు అర్హులు,ఎవరు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి ఎవరు అనర్హులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే విధివిధానాలతో ప్రభుత్వం ఆదేశించడంతో ఆ ప్రకారం ఆదివారం తిరుమలాయపాలెం మండలంలో, దమ్మాయిగూడెం, పిండిప్రోలు తిరులయపాలెం, తెట్టెలపాడు,కాకరవాయి, గ్రామాలలో పర్యవేక్షించి ఈ విధంగా యాప్ ను ఉపయోగించుకోవాలి అని తెలియపరుస్తూ కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ పీవీ రామకృష్ణ ప్రారంభించారు గ్రామంలో బడుగు బలహీన వర్గాలు ఎవరైతే అట్టడుగు వర్గాల ఉంటారో, ఎవరికైతే ఇల్లు లేవో మొదటి దశగా పారికు మాత్రమే ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం జీవో జారీ చేయడంతో ఆ విధానాన్ని గ్రామంలో తిరుగుతూ వారికి సవివరంగా తెలియజేస్తూ ఈ విధంగా యాప్ ను ఉపయోగించుకోవాలి అని తెలియపరుస్తూ ఈరోజు కార్యక్రమాన్ని చేపట్టినారు ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ఎంఆర్ఓ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సండ్ర చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియంది కాదు

## -విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నేతలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
మాజీ ఎమ్యాల్యే సండ్ర చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియంది కాదని స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి అభివృద్ధికి నోచుకోని ఎన్నో గ్రామాల్లో అభివృద్ధి చేసి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రగతి పదంలో నడిపించారని పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పెనుబల్లి బిఆర్ఎస్ మండల నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోని మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి పథంలో నడిపించిన సంగతి ప్రజలకు తెలుసునని అన్నారు. పెనుబల్లి మండలంలో బీటీ రోడ్లు, సిసి రోడ్లు, శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ ఆసుపత్రిలోని నూతన భవన నిర్మాణాలు కనిపించడం లేదా అని పాలక పక్షాన్ని ప్రశ్నించారు. కళ్ళకు కట్టినట్లుగా సండ్ర చేసిన అభివృద్ధి కనిపిస్తున్న విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని ఈ సందర్భంగా పెనుపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు,పసుమర్తి వెంకటేశ్వరరావు, లగడపాటి శ్రీను, చెక్కిలాల లక్ష్మణరావు, కొప్పుల గోవిందరావు, గోదా చెన్నారావు, మందడపు అశోక్ కుమార్, వంగ గిరిజాపతి, తేజవత్ తావు నాయక్, మల్లెల శ్రీను, షేక్ గౌస్, ఇతర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 8 :**
కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మండలంలో పలు గ్రామాల్లో సిసి రోడ్లు భూమి పూజ కార్యక్రమంలో భాగంగా వారు తెలిపారు. అందులో భాగంగా వారు , మహిళలకు అగ్ర తాంబూలం ఇచ్చారని మహిళ ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. కల్లూరు మండలంలో ఆదివారం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా కొర్లగూడెం లో రూ,25 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్టిసి లో ఉచిత ప్రయాణం ,ఇందిరమ్మ గృహాలు, మహిళల పేరు మీద, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇంకా చెప్పుకుంటూ పోతే ఇటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామీణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పేరువంచ గ్రామంలో రూ, 25 లక్షల వ్యయంతో నిర్మించిన సీ సీ రోడ్డును, రూ,25 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాలును వారు ప్రారంభించారు .అదేవిధంగా రూ,29 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు.ఎన్ఎస్పీలో , పుల్లయ్య బంజరు రోడ్డులోరూ,46 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు పల్లె దవఖానాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎల్లంకి ఎస్టేట్లో రూ,20 లక్షల వ్యయంతో సిసి రోడ్లు. ప్రతాప్ అపార్ట్మెంట్ వద్ద రూ,38 లక్షల వ్యయంతో సిసి రోడ్డు.జిడిపి పల్లి లో మరో రూ, 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీ సీ రోడ్లనుభూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర చౌదరి, చైర్మన్ కాస్తాల నరేం ద్ర,ఎంపీడీవో చంద్రశేఖర్, పీ ఆర్ డి ఇ వెంకటేశ్వరరావు, పీ ఆర్ ఏ ఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఆర్యవైశ్య సంఘము జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, నియోజక వర్గ సేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, మాజీ యం పీ టీ సీ సభ్యులు అంకిరెడ్డి సత్యన్నారాయణ రెడ్డి,ఏనుగు సత్యంబాబు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు , కె.వి.ఆర్, పరిమి భరత్, శివకుమార్ నాయక్ , మాజీ యం పీ టీ సీ, ధామాలరాజు, నల్ల ్ట్ల పుల్లయ్య, బత్తుల రాము, జంగా పిచ్చిరెడ్డి యనుముల రాము, యా కూబ్ అలీ, తక్కిళ్ళపల్లి ప్రతాప్ చౌదరీ, కుంచాల, గురవయ్య, వీరయ్య, బాజి,రేహమత్త్,సంఘం రామకృష్ణ, శీలం కృష్ణారెడ్డి స్వామి, ఈసూబ్ ,కీసర మధు సూధనరెడ్డి,కీసర మోహన్ రెడ్డి కీసర శ్రీనివాసరెడ్డి, కీసర వీర మోహన్ రెడ్డి, లక్కినేని కృష్ణ నోటి కృష్ణారెడ్డి, మట్టా రామకృష్ణ , కంభంపాటి పుల్లచారి,తోట సుబ్బారావు, చందు నాయక్, పంతులు ,బైర్ల,కాంతారావు, రాజబోయిన శ్రీను, పెద్దబోయినా శ్రీను, యాసా శ్రీకా ంత్, మాజీ వార్డు సభ్యులు సైదా, తండు రాములు,గుగులోతు ప్రసాద్ ప్రవీణ్, గోపాలరావు, మురళీ, జీవన్రెడ్డి, యన్ ఎస్ యు ఐ మురళీ, వనుకూరి ప్రభాకరరెడ్డి,కోనూరు పుల్లయ్య,రాము, మాజీ సర్పంచ్ రావి పాపారావు, వంశీ నాయక్, కీసర బుజ్జిరెడ్డి, బొల్లం రామారావు, మచ్చా వెంకటేశ్వరరావు, మర్శకట్ల బాలరాజు,రామకృష్ణ, ఓర్సు కృష్ణ, స్వామి రెడ్డి,కిషోర్ థత్, బంకా బాబు, వైకుంఠ శ్రీనివాస్, శీలం నాగిరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీ 6 గ్యారంటీలు 66 అబద్ధాలు..

## -రాబోయే స్థానిక ఎన్నికలకు సంసిద్ధులు కావాలి.. మల్లేష్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా 6 గ్యారంటీలను అంగట్లో కలిపాడు.ఆరు గ్యారంటీలు 66 అబద్ధాలు చెప్తున్నారు. ధరణి పోర్టల్ బంగాళాఖాతంలో తొక్కుతామన్నారు. భూమాత పోర్టల్ అమలు చేస్తామన్నారు.ప్రభుత్వ రైతు భరోసా ఇస్తానని నిండా ముంచిండు.ఆరు గ్యారంటీలను కల్యాణ లక్ష్మి హామీ,తులం బంగారం ఎటుబాయే,2500 రూ డబ్బులు ఇస్తానని ఆడబిడ్డల్ని మోసం చేశాడు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు మండల ప్రజలకు దిశనిర్దేశం చేశారు.అదేవిధంగా మీరు కూడా మోసపోవద్దు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ అంశంపై ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రంలో జరుగుతున్నట్టు సమావేశంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.మండల అధ్యక్షులు బండారు రమేష్ అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు బండారి నరేష్ జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సుజాత సింగరేణి మండలంలో బిజెపి పార్టీ ఉందంటే అది గత 20,30 సంవత్సరాల కాలంలో బిజెపి పార్టీలో ఉనారు.ఆ కాలంలో కూడా పార్టీని వీడకుండా కష్టపడి పార్టీ డెవలప్ కోసం నారాయణ, వేదిక ముందు నా తోటి అక్క చెల్లెమ్మలకు బిజెపి పార్టీలో ఉండటం గర్వకారణంగా ఉందని బండారి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు పథకాలు మహాలక్ష్మి పథకం గృహలక్ష్మి తర్వాత మహాలక్ష్మి పథకాలు మహిళలకు 2500 ఇస్తానని చెప్పి గవర్నమెంట్ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.తర్వాత ఆరు గ్యారంటీని మర్చిపోయి 66 మోసాలతో ప్రజల్ని మోసం చేసినందుకు ఇప్పుడు ప్రజా పాలన వేడుకలు జరుపుకుంటుంది.కాబట్టి మనందరం కలిసికట్టుగా పోరాటం చేస్తే గవర్నమెంట్ మెడలోంచి పథకాలు సాధించటానికి మీ అందరి తోడ్పాటు కావాలని ప్రజలను కార్యకర్తలను బండారిజం కోరారు.ఆరు గ్యారంటీలు హామీలు అరవై అబద్ధాలు.రైతులు ధాన్యం ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. వైరా నియోజకవర్గ ఇంచార్జ్ నెల్లూరు కోటేశ్వరరావు జిల్లా కార్యదర్శి బి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయం రామ్మూర్తి జిల్లా కార్యవర్గ సభ్యురాలు భూక్య సుజాత అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి గుగులూర్ మాన్సింగ్ మండల యువమోర్చా అధ్యక్షులు సూర్యుబాక జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ సోల్జర్ అవార్డు అందుకున్న బాబురావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**-మండలంలోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు బ్లడ్ సోల్జర్ అవార్డు ను అందుకున్నారు.52 సార్లు రక్తదానం చేసినందుకు గాను,మనం స్వచ్ఛంధ సంస్థ నార్కట్పల్లి లో ఆదివారం అవార్డును అందుకున్నారు.సంస్థ ప్రారంభించి 100 రోజులు పూర్తైయిన సందర్భంగా నార్కెట్పల్లి రక్తదాన శిభిరంలో అవార్డు ను అందించారు.ఈ అవార్డు ను ఎం.ఎన్.జె.ఇన్సిట్యూట్ ఆఫ్ అంకలాజీ అండ్ రీజినల్ క్యాన్సర్ వైద్యా శాల కు చెందిన డాక్టర్ ఆరుణ.మనం స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు ల చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత 52 సార్లు రక్తదానం చేయటం వలన కొద్ది మంది ప్రాణాలను తాను కాపాడగలిగి ఉంటానని పేర్కొన్నారు.అవార్డు పట్ల సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. ఈ సందర్భంగా బోడ్డు బాబురావు పలువురు అభినందించారు.



## బూడిదంపాడులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 8 ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో ఉపసర్పంచ్ నల్లమోతు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కల్పించిన ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉపయోగించుకుని వంద రూపాయల సభ్యత్వ నమోదుతో రెండు సంవత్సరాల పాటు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందాలని కోరారు ఖమ్మం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని తెలియజేశారు గ్రామాలలో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి తోడ్పాటు అందిసున్నారని తెలిపారు నమోదు కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య, వడ్డెం విజయ్, గ్రామ నాయకులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మోత్కూరి వెంకటేశ్వర్లు మాటేటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## పేరువంచ గ్రామాభివృద్ధికి కోటి లక్ష రూపాయలతో అభివృద్ధి పనులు

### -శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్





కల్లూరు డిసెంబర్ 7(సూర్య న్యూస్): మండలంలోని పేరువంచ గ్రామపంచాయతీకి 25 లక్షలు రూపాయల సీసీ రోడ్డు పనులు పూర్తవుతుండగానే కొత్తగా 29 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు శంకుస్థాపన, 25 లక్షలు తో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ ఆదివారం శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేరువంచ గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పాలనలో చేసిన గ్రామ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి గ్రామ ప్రజలకు తెలియజేసారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.త్వరలో ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3500 చొప్పున కేటాయించిగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గం కి ఇళ్ళ మంజూరి సంఖ్య పెంచేలా కృషి చేసి నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు,ఏనుగు సత్యంబాబు, ఎంపీడీఓ, పంచాయతీ ఇంచార్జ్, డి ఈ ,పి.ఆర్.ఏ.ఈ, ప్రభుత్వ అధికారులు, లక్కినేని కృష్ణ, తోట సుబ్బారావు,కంభంపాటి పుల్లాచారి, గ్రామ కార్యదర్శి రాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పేరువంచ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ నాయకులు కీసర మోహన్ రెడ్డి,కీసర మధుసూదన్ రెడ్డి, కీసర శ్రీని వాస్ రెడ్డి, నియోజకవర్గం యూత్ జనరల్ సెక్రటరీ పరిమి భరత్, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాల్ రావు,యన్.యస్.యు.ఐ.కొండపల్లి మురళి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొట ఉపేందర్(బన్నీ ) కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు మట్ట రామకృష్ణ ,కార్యకర్తలు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు,మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీజీ మెడిసిన్ కౌన్సిలింగ్ మొదలు పెట్టాలి

### -తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, -మల్లెంపాటి అప్పారావు డిమాండ్



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

డిసెంబర్ 8 ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? గతం లో 4 సంవత్సరాలు వరుసగా తెలంగాణ లో చదవక పోతే, వాళ్ళను నాన్ లోకల్ గా పరిగణిస్తూ తెలంగాణ ప్రభుత్వం జూన్ నెల 2024 లో జీవో తేవడం ద్వారా కొంతమంది అన్యాయమని మెడిసిన్ పీజీ కోర్సు కొరకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్రాసిన వాళ్ళు హైకోర్టు కి వెళ్లారు. దాని వలన మన రాష్ట్రం లో స్టేట్ కోట కౌన్సిలింగ్ ఆగినది. ఆల్ ఇండియా కోటా సెకండ్ కౌన్సిలింగ్ కూడా ఆప్షన్ స్టార్ట్ అయింది. రేపు ఆఖరి రోజు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సంబంధిత రాష్ట్ర కోటా ఫస్ట్ లిస్ట్ కౌన్సెలింగ్ పూర్తి అయింది. రాష్ట్ర కన్వీనర్ కోటా లో ఫస్ట్ లిస్ట్ లో సీటు రాని వాళ్ళు ఆల్ ఇండియా కోటా సెకండ్ కౌన్సెలింగ్ కి వెబ్ ఆప్షన్స్ పెట్టుకుంటారు, కానీ మన రాష్ట్రం లో స్టేట్ కోట ఫస్ట్ లిస్ట్ మొదలు అవ్వలేదు, దీని మూలంగా ఆల్ ఇండియా లెవెల్ లో మంచి ర్యాంకులు వచ్చిన వాళ్ళు ఇప్పుడు ఏమి చెయ్యాలి? అలాగే రాష్ట్రం లోని చాలా మంది అభ్యర్థులు కొట్టుమిట్టాడు తున్నారు. స్టేట్ కోటా కోసం ఆగితే సీట్ వస్తుందా రాదా? ఆగకపోతే అల్ ఇండియా కోటాలో ఏ రాష్ట్రం లో వస్తుందో? ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తగు విధముగా స్పందించాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. అసలు రాష్ట్ర స్థాయి ర్యాంకుల మెరిట్ లిస్టు కూడా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రజా పాలన సంబరాలలో మునిగి తేలి విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడటాన్ని మానుకొని పీజీ మెడిసిన్ కోర్సుల కౌన్సెలింగ్ మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రశ్నించే గొంతుక మూగబోయింది

### -ప్రసాద్ సంస్మరణ సభలో అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి







ఖమ్మం సూర్య టౌన్ న్యూస్: ప్రజల పక్షాన రాజ్యాంగ బద్దమైన హక్కుల కోసం ప్రశ్నిస్తూ పోరాడే పోటు ప్రసాద్ మరణంతో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని తెలం గాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగిన పోటు ప్రసాద్ సంస్మరణ సభలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ మరణం ఓ షాక్ అని ఊహించని ఈ పరిణామం నుంచి కోలుకోవడం పార్టీ శ్రేణులకే కాదు ఆయన సన్నిహితులకు ఇబ్బందికరమేనన్నారు. ప్రసాద్ అనారోగ్యానికి గురై మరణానికి దగ్గరగా ఉన్న దాఖలాలు లేవని అయినా ఆకస్మిక మరణం పొందడం బాధాకరమన్నారు. హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడే ప్రసాద్ లాంటి వారిని కోల్పోవడం యావత్ సమా జానికి తీరని లోటన్నారు. హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదిస్తూ, వివరిస్తూ రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు సాగించే వ్యక్తులను కోల్పోవడం ఈ వ్యవస్థకు చాలా నష్టమన్నారు. పోటు ప్రసాద్ మితభాషి అని ఇలా ఉండేవారిలో సామాజిక పరమైన సంఘర్షణ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పోరాటాలు సాగిస్తున్న వ్యక్తులు మరణించడం అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని నష్టమన్నారు.

**తుదిశ్వాస వరకు పోరాడిన ప్రసాద్ : పువ్వాడ**

పోటు ప్రసాద్ తుదిశ్వాస వరకు ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడారని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ విద్యాభ్యాసం కోసం ఖమ్మం వచ్చిన ప్రసాద్ విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగారని కమ్యూనిస్టు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని పలు సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటంలో ముందు భాగంలో నిలిచారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబం యావత్ పార్టీకి అంకితమై పనిచేసిందని సమాజ మార్పు కోసం ఆ కుటుంబం చేసిన త్యాగం వెలకట్ట లేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కడ వరకు ప్రయత్నించడమే అత్యుత్తమ కమ్యూనిస్టు లక్షణమని ఆ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ ఉండాలని పువ్వాడ సూచించారు.

**జిల్లా శాఖను ఆదర్శంగా నిలిపారు :పల్లా వెంకట రెడ్డి**

కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేళ ఖమ్మం జిల్లా సమితిని రాష్ట్రంలోనే మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిపిన ప్రసాద్ మహోన్నతుడని నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జన్మించిన పోటు ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబానికి ఎనలేని చరిత్ర ఉందని ఆ కుటుంబ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ప్రసాద్ సిద్దాంతాన్ని ఆచరణలో చూపిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆదర్శవంతమైన విప్లవకారున్ని పార్టీ కోల్పోయిందన్నారు.

**ఆదర్శవంతమైన కమ్యూనిస్టు ప్రసాద్: ముప్పాళ్ల**

ఆదర్శవంతమైన కమ్యూనిస్టులలో పోటు ప్రసాద్ ఒకరని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే. ఆయనకు ఇచ్చే నివాళి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్లో లౌక్యం ఉందని అదే సమయంలో బాధ్యతల విషయంలో రాజీపడే వాడు కాదన్నారు. ఈ సభలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, ఎ. వనజ, బాగం హేమంతరావు, పశ్య పద్మ, ఎస్ కె సాబీర్పషా, మహ్మద్ మౌలానా, గుమ్మడి నర్సయ్య, ఆవునూరి మధు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, పోతినేని సుదర్శన్, పోట్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు. ఈ సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

## అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదు

### -: ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

ఖమ్మం (సూర్య బ్యూరో): అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఖమ్మం నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అమలుల్లో వున్న సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షల నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు. నిబంధనలు అతిక్రమించి ర్యాలీలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే చట్టపరంగా సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# 12 ఏళ్ల అపార అనుభవం

**-మహిళలకు మహిళ చేత శిక్షణ**
**-నమ్రత నమ్మకం ఓపికతో పికప్ అండ్ డ్రైవ్**
**-బాబా డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో డాక్టర్లు లాయర్లు విద్యార్థినిలు గృహిణుల కోసం ప్రత్యేక సమయాలు**
**-శిక్షకురాలు యం డి.నజ్మ**





ఖమ్మం (సూర్య బ్యూరో):




డ్రైవింగ్ రంగంలో 12 ఏళ్ల అపార అనుభవం , నమ్రత నమ్మకం మరి ఎంతో ఓపికతో పికప్ అండ్ డ్రైవ్ ద్వారా మహిళలకు మహిళ చేత కార్ డ్రైవింగ్ లో ఆమె శిక్షణ ఇస్తున్నారు. ఆమె యే యం డి. నజ్మ , కార్ డ్రైవింగ్ శిక్షకురాలు.బాబా డ్రైవిం గ్ స్కూల్ ఆధ్వర్యంలో ఇప్పటికే శిక్షకురాలుగా వ్యవహరిస్తున్న యం డి. నజ్మ , పుష్కర కాలం లో వందలాది మహిళ డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, బ్యాంక్ మేనేజర్లు, విద్యార్థినిలకు , గృహిణులకు కార్ డ్రైవింగ్ శిక్షణ ఇచ్చారు. పికప్ అండ్ డ్రైవ్ చేస్తూ నమ్రత నమ్మకం మరి ఎంతో ఓపిక రక్షిస్తూ ప్రదర్శిస్తూ కార్ డ్రైవింగ్ నేర్చుకుంటున్న వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ మహిళా కార్ శిక్షకురాలికగా ఖమ్మం నగరంలో అనతి కాలంలోనే ఉత్తమ శిక్షకురాలిగా పేరు గడించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు యండి. నజ్మ కార్ డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు లంచ్ బ్రేక్ ఇస్తున్నారు. ప్రత్యేకంగా మహిళలకు మహిళ చేతా కారు డ్రైవింగ్ అంశంలో బాబా కార్ డ్రైవింగ్ తన దైన ప్రత్యేకతను సంతరించుకుంది. కార్ డ్రైవింగ్ లో విశేష అనుభవాన్ని గడించిన కారు శిక్షకురాలు యం డి. నజ్మ , నమ్రతగా నమ్మకంగా ఓపికగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొ దిస్తూ కారు డ్రైవింగ్ లో ఇస్తున్న శిక్షణ పట్ల మహిళలలో త్వరితగతంగా కారులో శిక్షణను పూర్తి చేస్తున్నారు .శిక్షణ పూర్తయిన అనంతరం స్వయంగా తామే ధైర్యంగా కారు డ్రైవింగ్ చేసుకుం టున్నారు. గతంలో ఇందిరా నగర్ ప్రాంతంలో స్టార్ డ్రైవింగ్ స్కూల్లో పనిచేసిన ఆమె ప్రస్తుతం ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ ప్రాంత౦లో గల అబ్దుల్ కలాం నగర్ బి విజయ హాస్పిటల్ కాంప్లెక్స్ లో బాబా మోటర్ డ్రైవింగ్ స్కూల్ లో శిక్షకురాలిగా పనిచేస్తున్నారు. ఖమ్మం నగరం మున్సిపల్ కార్పొరేషన్ కాకముందు ఖమ్మం నగరం మునిసిపాలి టీగా ఉన్న సమయంలో అఫ్రోజ్ సమీనా చైర్ పర్సన్ గా వ్యవహరిస్తున్న సమయంలో యం డి. నజ్మ ను ఉత్తమ శిక్షకు రాలిగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.

ఆఫీస్ సమయం ఉదయం 8 గంటలు కాగా డ్రైవింగ్ నేర్చుకోవాలనే ఆసక్తిగల మహిళలు తమకు నచ్చిన సమయ౦౦లో నే కారు డ్రైవింగ్ లో శిక్షణ శిక్షణ ఇస్తామని కారు డ్రైవింగ్ శిక్షకు రాలు యం డి. నజ్మ ఈ సందర్భంగా తెలిపారు. ఆఫీసు సమయ౦౦లో లేదా ఫోన్ చేసి తనను సంప్రదించ వచ్చని నజ్మ పేర్కొన్నారు.

# వైరా నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్7) మండలంలోని గ్రామాలన్నీ అభివృద్ధిలో వెనకబడిన ఏజన్సీ నియోజవర్గమైన వైరా కు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆదివారం సింగరేణిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...స్థానిక నీటి వసతులతోనే నియోజకవర్గ రైతులు వ్యవసాయాన్ని చేస్తున్నారన్నారు.సీతారామ ప్రాజెక్టు నీటిపై పాలకులు నియోజకవర్గ ప్రజలను ఊరిస్తున్నారు.తప్ప నీళ్లు రప్పించటం లేదని విమర్శించారు.విద్య,వైద్యం, మౌళిక వసతుల కల్పనలో సైతం వెనకబాటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పోడు సమస్య అధికంగా ఉందని పోడు రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవటం ద్వారా సీపీఐ(ఎం) ప్రజా సమస్యలు పరిష్కారం చూపుతుందన్నారు. ఈనెల 11 సిపిఐ(ఎం) వైరా డివిజన్ మహాసభలు కొనిజర్ల మండలం సింగరాయపాలెం జరపనున్నట్లు తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేసంలో సీపీఐప(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర,నాయకులు వజ్జ రామారావు,తలారి దేవప్రకాష్, దాసరి మల్లయ్య,బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, తేజావత్ చందర్, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం.. వజ్ర రామారావు

**-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాదు అమలులో చూపాలి.. వజ్జా...**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)తెలంగాణ రాష్ట్రంలో మండలాల్లో ఉన్న రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగరేణి మండలం చర్లపల్లి,మాణిక్యారం గ్రామాలలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా,సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పనిముట్లు ఇవ్వాలని పోస్ట్ కార్డు ద్వారా రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదని రూ.2లక్షల పైబడి రుణం ఉన్న రైతులకు కూడ మాఫీ వెంటనే చేయాలని లేఖలో కోరారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల వివక్ష చూపుతున్నాయని విమర్శించారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడానికి చట్టబద్ధ చేస్తానని విద్యుత్ నియంత్రణ బిల్లు ఉప సంహరిస్తానని హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. దీనిపై రైతు సమాఖ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమం నడుస్తుందన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో అలసత్వం ప్రదర్శించిందని విమర్శించారు రైతు సమస్యలపై దశలవారు ఉద్యమాన్ని చేపట్టినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో కరపటి సీతారాములు, కల్తి రామచంద్రు, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకన్న, బత్తుల శేఖర్, ఎల్లెబోయిన వీరబాబు, పాయం ఎర్రయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుక జరుపుకున్న యువకుడు



**వైరా టౌన్(సూర్య న్యూస్):- డిసెంబర్ 08**

మండల పరిధిలోని పాలడుగు గ్రామానికి చెందిన పల్లెపోగు ఆదాం,దీనమ్మ దంపతుల కుమారుడు ఉదయ్ భాను జన్మదిన వేడుకలను ఆదివారం గొల్లపూడి గ్రామంలో గల వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు.ఆశ్రమంలో ఉన్న వృద్దులకు బ్రెడ్డు పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా తమ కుమారుడి పుట్టినరోజు వేడుకను వృద్ధుల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు.రానున్న రోజుల్లో వృద్ధాశ్రమానికి తన వంతు సహాయ సహకారాలుఅందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోదుగు సాగర్,పాలడుగు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# నేడు..ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు



ఖమ్మం (సూర్య బ్యూరో):

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, తెలంగాణ ప్రధాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను నేడు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు ఆఫీస్ లో ఉదయం 10:30 గంటలకు కేక్ కటింగ్ వేడుక ఉంటుంది. ఆరు దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియమ్మ.. త్యాగాలను ఈ సందర్భంగా ముఖ్య అతిధులు.. వివరించనున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, శ్రేణులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ఎంపీ వద్దిరాజు హై కమిషనర్ పసుపులేటికి సత్కారం







ఖమ్మం (సూర్య బ్యూరో):

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనదేశంలో గ్రెనడా హై కమిషనర్ పసుపులేటి గీతా కిషోర్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తెనాలికి చెందిన ఆయన హైదరాబాద్ నిజాం కళాశాలలో డిగ్రీ చదివి 45ఏళ్ల కిందట గ్రెనడా వెళ్లి వ్యాపారాలు చేస్తూ అక్కడే స్థిరపడ్డారు.వ్యాపార,సేవా రంగాలలో గీతా కిషోర్ కృషిని కొనియాడుతూ ఇంగ్లాండ్ చక్రవర్తి చార్లెస్ మెంబర్ ఆఫ్ బ్రిటీష్ ఎంపైర్ (MBE) బిరుదుతో గౌరవించారు.గ్రెనడాకు 1974లో స్వాతంత్ర్యం సిద్ధించినా,ఇంకా కూడా ఇంగ్లాండ్ మోనార్కీ కిందనే కొనసాగుతున్నది.ఆయన పుట్టి పెరిగిన ఇండియాకు తమ గ్రెనడా దేశం తరపున దౌత్యవేత్తగా పంపడం విశేషం.గీతా కిషోర్ నియమాకం పట్ల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ ఇది చాలా అరుదైన సందర్భమని వ్యాఖ్యానించడం జరిగింది.గీతా కిషోర్ తన తెలంగాణ పర్యటన సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హైకమిషనర్ పసుపులేటిని ఎంపీ వద్దిరాజు తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆది విష్ణుమూర్తి,ముద్దు వినోద్,ఆకుల రజిత్ కుమార్,ఊసా రఘు, చెరుకూరి శేషగిరిరావు తదితరులతో కలిసి శాలువాతో సత్కరించారు,కొద్దిసేపు ఇష్టాగోష్టి జరిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణాలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులను గెలిపించి, తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో యూత్ కాంగ్రెస్ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కొంతమంది కమిటీ సభ్యులు కొత్వాల ను కలవగా, ఆయన వారిని శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కృషి వలనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో విజయదుందుభి మోగించిని అధికారంలోకి వచ్చిందన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజలను పార్టీ వైపు మళ్లించాలని కొత్వాల వారిని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వీరమల్లు గణేష్, మెలిగ మహేష్, బండి నాగరాజు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బాశెట్టి సోమయ్య, నూనావత్ సుమన్ నాయక్, అజ్మీరా హుస్సేన్, ఇమ్రాన్, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## 1991 - 1992 బుల్లేరు గూడెం హైస్కూల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఎంతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పూర్వ గురువులు పాల్గొనడం జరిగింది. దీనిలో భాగంగా గురువులను సత్కరించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా 32 సంవత్సరాల క్రితం గుర్తులను గుర్తు చేసుకోవడం జరిగింది వివిధ ప్రాంతాల నుండి సుమారుగా 150 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని ఒకరినొకరు ఆ లింగం చేసుకొని సంతోషంతో భావోద్వేగానికి లోనయ్యారు. చాలామంది మెమోరీస్ గుర్తు చేసుకుని ఆనందానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో బుల్లేరు గూడెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు 91-92 ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాములు, నాగేశ్వరావు, సాంబశివరావు, గుణసుందరి , శ్రీనివాస్ , హరి , పద్మజ మేడం వీరు కూడా వచ్చి మమ్మల్ని ఆశీర్వదించారు. దీంట్లో పూర్వపు విద్యార్థులు, ఏనుగుల శ్రీను, తాటికొండ సురేష్, రాజశేఖర్, భానుమూర్తి, నాగరాజు, అమిత్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** సమగ్ర శిక్షా ఉద్యోగులు గత మూడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్లో చేస్తున్న రిలే నిరసన దీక్షలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ (టేకులపల్లి) పాల్గొని వారికి మద్దతును, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని, ఈ లోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ, రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న, కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో, పాఠశాల విద్యా బలోపేతంలో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షా శిబిరంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్రావు, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా, ఎస్ఎస్సి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య, ప్రధాన కార్యదర్శి చందు భట్టు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్ధు, ముఖ్య సలహాదారు వనమా సురేష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమాఅత్-ఏ-ఇస్లామి హింద్ ప్రజాసేవలో నిమగ్నమైన సంస్థ

### రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలీద్ ముబషిర్



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** జమాఅత్-ఏ-ఇస్లామి హింద్ గత 75 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్న సంస్థ అని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలీద్ ముబషిర్ పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు. నిరుపేదలు, అవసరార్థులకు సహాయం చేయడం, బాధితులకు ఉపశమనం అందించడం, వితంతువులకు ఆర్థిక సహాయం, అనాథలు, నిరాశ్రయులైన పిల్లల చదువులకు సహాయపడడం వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యకలాపాలను నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో క్లినికులు, మల్టి-స్పెషాలిటీ ఆసుపత్రులు నడుపుతోంది. ఈ ఆసుపత్రుల్లో పేదలకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతోందన్నారు. సాంకేతిక విద్యాబ్యాసం చేయాలనుకుంటున్న నిరుపేద విద్యార్థులకు సహాయమందిస్తుంది. తెలంగాణలోని వివిధ ప్రదేశాలలో కంప్యూటర్ కేంద్రాలు నడుపుతోంది. ఇక్కడ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఉచితంగా లభిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, జమాఅత్-ఎ- ఇస్లామి హింద్ సమాజం నుండి చెడులను నిర్మూలించడానికి, సన్మార్గాన్ని, మంచి పనులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుందని, సమాజంలో శాంతిని, ప్రశాంత వాతావరణాన్ని కాపాడ్డానికి కృషి చేస్తుందని తెలిపారు. మానవాళికి సరైన మార్గం చూపించడానికి, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల సామాజిక సమానత్వం కోసం ప్రయత్నిస్తుందని, మెరుగైన పరిపాలన కోసం, ప్రజలకు మేలు చేసె విధానాల కోసం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని జమాఅతె ఇస్లామి హింద్ గుర్తు చేసారు. ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మైనారిటీలు ఆశిస్తున్నారని, తమకే కాదు ఎస్సి, ఎస్టీ బడుగు బలహీన వర్గాలందరికి న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారన్నారు. కాని, ప్రభుత్వసంస్థల్లో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం, దిగజారుతున్న శాంతిభద్రతల పరిస్థితి, పెరుగుతున్న నిరుద్యోగం వంటి సమస్యలు తక్షణం పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. ఖమ్మం వరదలు బారీ ప్రాణ ఆస్తి నష్టాలకు కారణమయ్యాయి. జమాఅతె ఇస్లామి హింద్ నాయకత్వం, ఖమ్మం కార్యకర్తలు సకాలంలో స్పందించి, వరద బాధితులకు సహాయమందించారు. పునరావాస కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. జమాఅత్ బృందం 5,000 కన్నా ఎక్కువ మంది బాధితులను గుర్తించి, రేషన్ కిట్లు, ఆహార ప్యాకెట్లు, పాత్రలు, గృహోపకరణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాదు ఇళ్లు ధ్వంసమైన కొందరికి ఆశ్రయం కల్పించడం జరిగిందని, వరదల వల్ల నష్టపోయిన వ్యాపారస్తులకు సహాయసహకారాలు అందించడం జరిగింది. బాధితులలో అవసరమైన వారికి వీల్ చైర్లు, ఈ-రిక్షాలను అందించే ఆలోచనలు కూడా ఉన్నాయన్నారు . హైదరాబాదులో జలాశయాల పరిసరాలలో చట్టవిరుద్ధంగా కట్టిన నిర్మాణాలు, భవనాల కూల్చివేత కార్యక్రమం హైడ్రా చేపట్టింది. కాని ఈ కూల్చివేతల పట్ల ప్రజల్లో ముఖ్యంగా కూల్చివేతలకు గురయిన ప్రాంతాల్లో నివాసాలను కోల్పోయిన. వారిలో వ్యతిరేకత, ఆగ్రహావేశాలు, ఆందోళనలున్నాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత, అధికారాలు ప్రభుత్వానికి ఉన్నాయి. అయితే. పేద ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించాలని జమాఅతె ఇస్లామి హింద్ విజ్ఞప్తి చెస్తోందన్నారు.ఇటీవల కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితి దిగజారడం ఆందోళన కలిగిస్తోందని, మెదక్ ఉద్రిక్తతల తరువాత, విద్వేష శక్తులు ఆసిఫాబాద్ జిల్లా జైనూర్లో మస్జిదులపై దాడులకు పాల్పడ్డాయన్నారు. ముస్లింల వ్యాపారాలు, ఆస్తులను ధ్వంసం చేశారు. ఈ విద్వేష శక్తులు సికింద్రాబాద్, జహిరాబాద్లో కూడా సమస్యలను సృష్టిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలి. గత ప్రభుత్వకాలంలో ఇలాంటి సంఘటనలు చాలా తక్కువ. తెలంగాణ పోలీసులు శాంతిభద్రతలు కాపాడ్డానికి సత్వర చర్యలు తీసుకోవాలి. సమాజంలో శాంతి సామరస్యాలు కాపాడాలి.వక్స్ (సవరణ) బిల్లు 2024 విషయంలో జమాఅతె ఇస్లామి హింద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రతిపాదిత సవరణలు వక్స్ ఆస్తులకు నష్టం కలిగిస్తాయని, వక్స్ ఆస్తుల నిర్వహణను దెబ్బతీస్తాయని జమాఅత్ బావిస్తోంది. ఈ బిల్లు మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులకు దెబ్బ తీస్తుంది. దేశవ్యాప్తంగా వక్స్ సంస్థల స్వేచ్ఛా స్వతంత్రాలకు విరుద్ధమైనది. కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకించడాన్ని జమాఅత్ ప్రశంసిస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వక్స్ ఆస్తుల దురాక్రమణలు తొలగించి, దుర్వినియోగాన్ని అరికట్టి, వక్స్ ఆస్తులను కాపాడాలని కోరుతోంది.తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. అలాగే మెరుగైన సమాజనిర్మాణంలో జర్నలిస్టులు తమ పూర్తి పాత్ర పోషించాలని, సామరస్యాన్ని భంగపరిచే పేక్ వార్తలు, వదంతులు వ్యాప్తి చెందకుండా చూడాలని కోరుతోంది. జర్నలిస్టులు ప్రజా సమస్యలను హైలైట్ చేయడం ద్వారా ప్రజా సంక్షేమం కోసం పని చేయాలని విజ్ఞప్తి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో నయిముద్దీన్ రాష్ట్ర సెక్రటరీ,డాక్టర్ ఫసీవుల్లాహ్, షారుఖ్ యజ్దానీ, జిల్లా అద్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్, పట్టణ అధ్యక్షులు, షేక్ జహంగీర్ పట్టణ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య (మేజర్న్యూస్)-** మండలంలోని పలు పంచాయతీల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. పాత తడికలపూడి, స్టేషన్ తడికలపూడి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, చింతలంక, బిల్లుడు తండా, తొమ్మిదోమైల్ తండా, బేతంపూడి, సామ్య తండా, బోడు, పాతర్లగడ్డ, బండ వారి గుంపు గ్రామాల్లో సైడు కాల్వల నిర్మాణం, వాగులపై వంతెనల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ముత్యాలంపాడు గ్రామంలో తన గురువు ఎండి గాలిబ్ ను కలిసి ఆరోగ్య పరిష్టితిని అడిగి తెలుసుకున్నారు. రామచంద్రునిపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశెట్టి ఖాదర్ బాబు ఇంటి వద్ద తేనీటి విందు స్వీకరించారు. అదే గ్రామంలో మాజీ సర్పంచ్ ఈసాల దేవయ్య సతీమణి పెద్దకర్మ హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. మొక్కంపాడు గ్రామంలో సైడ్ కాల్వలకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, ఏఈ నవీన్, మాజీ ఎంపీపీ బానోత్ మౌనిక, శంకర్ నాయక్, నాయకులు ఈది గణేష్, మధు రెడ్డి, అన్నారపు రవికుమార్, సతీష్, మోకాళ్ళ పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, సర్దార్, లక్ష్మయ్య, బండ్ల రజిని, శ్రీను, రావూరి సతీష్, సుధాకర్, సుదీప్, రమేష్, రాందాస్, శేఖర్, ఉండేటి ప్రసాద్, బుచ్చరాములు, తెల్లం రామచంద్రు, జారె వెంకన్న, ఊకె నాగులు, శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సింహాద్రి మనోజ్



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రము లో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పినపాక మండలానికి అధ్యక్ష బరిలో దిగిన జానంపేట యూవ నాయకుడు సింహాద్రి మనోజ్ కుమార్ ఆన్లైన్ వోటింగ్ లో విజయాన్ని సాధించి తన రాజకీయ ప్రస్థాన మార్కనీ నిరూపించుకున్నారు. విజయం తదనంతరం మణుగూరు లోనీ ప్రజా పాలన భవన్ లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పాయం భవిష్యత్తులో పినపాక మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని యువతనీ సరైన మార్గంలో నడిపించి వారికి ఉన్నత భవిష్యత్తు కల్పించే విధంగా కార్యాచరణ ఉంటుందని పాయం తెలియజేసారు .ఈ కార్యక్రమంలో పినపాక మండల , కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడి క్లీనర్లను కొరతపై అధికారులు స్పందించాలి

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని నెల్లిపాక సహకార సంఘ పరిధిలో ప్యాడి క్లీనర్లు అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని అశ్వాపురం సిపిఎం పార్టీ మండల కమిటీ రైతులు ధాన్యం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి సెంటర్లో ఒక ప్యాడీ క్లీనర్ ఉండటం వలన రైతులు తమ ధాన్యాన్ని సకాలంలో శుద్ధిచేసి కొనుగోలు కేంద్రాలకు అందించలేకపోవడంతో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే రైతుకు నష్టం వాటిల్లుతుందని వారన్నారు.గతంలో మొండికుంట కేంద్రంలో ఆరు మిషన్లు మిగతా సెంటర్లో మూడు లేక నాలుగు ఉన్నాయి అని. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి తక్షణమే ఏర్పాటు చేయాలని వారు తెలియజేశారు.



అంతేకాకుండా రైతులు వద్దు తడవకుండా టార్ ఫాల్స్ రైతులకు అందుబాటులో ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండి రాములు బద్ధం సెంబిరెడ్డి గౌడుగు వెంకన్న తునికె సుధాకర్ బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

### ఏఎంసీ అధికారులను వివరణ కోరగా

ప్యాడీక్లీనర్స్ లేక ఇబ్బంది పడుతున్న విషయంపై బూర్గంపాడు ఏఎంసి సెక్రెటరీ వివరణ అడగగా. కొరత ఉన్న మాట వాస్తవమేనని, ఇండెంట్ పెట్టమని ఇతర రాష్ట్రం నుండి దిగుమతి కావాలని రెండు రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుబాటులో ఉండే విధంగా అందిస్తామని వారు తెలియజేశారు.

## యువజన కాంగ్రెస్ నాయకున్ని సన్మానించిన ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఎలక్షన్స్ లో పోటీ చేసి 585 ఓట్లు సాధించి రెండోవ స్థానంలో నిలిచినందుకు టేకులపల్లి మండలంకి యూత్ కాంగ్రెస్ తరుపున ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సిలివేరు చంద్రశేఖర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందించారు. ఆదివారం బోడు గ్రామ పర్యటనలో భాగంగా చంద్రశేఖర్ ను శాలువా కప్పి సన్మానం చేశారు.

## సామాజిక న్యాయం.. రాజ్యాధికార లక్ష్యం..

### సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర..




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో గిరిజనులకు జరుగుతున్న దాడులు, అరికట్టాలని గిరిజన చట్టాలను పాలకులు కాలరాయకుండా చేస్తున్న కుట్రలు మానుకోవాలని కోరుతూ "సామాజిక న్యాయం.. రాజ్యాధికార లక్ష్యం.." పేరుతో సేవాలాల్ ఆధ్వర్యంలో సేన ప్రజా రగ్ జోళ్ యాత్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం ప్రారంభించారు. ఈ యాత్ర భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాల్ పల్లి, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ మీదుగా కొనసాగి ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 26 న ముగుస్తుందని తెలిపారు. టేకులపల్లి సేవాఘడ్లో ప్రజా రగ్ జోళ్ యాత్రను ప్రారంభించారు. ప్రేమ్ సింగ్ మహారాజ్ రాష్ట్ర నాయకులూ అంగోత్ రాంబాబు నాయక్ కు తిలకం దిద్ది ప్రారంభించారు. ప్రారంభ సభ లో జాతీయ కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న గిరిజనులే రాబోయే కాలంలో ముఖ్యమంత్రి పీఠం ఎక్కుతారని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దారావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించగా, సేవాలాల్ సేన నాయకులు దారావత్ ప్రేమ్చంద్ నాయక్, భూక్యా చిన్నబాబు నాయక్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

### మీరు చేస్తే సంసారం...మేము చేస్తే వ్యభిచారమా...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం.

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ మోసాల పార్టీ రేగా కాంతారావు 12 మాసాలు అంటున్నారు. రేగా నువ్వు చెప్పిన విద్య కదా 2018లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిన్ను గెలిపిస్తే నువ్వు మోసం చేసి బిఆర్ఎస్ పార్టీకి జంప్ అయింది. మీరు చేసింది సంసారం మేం చేసింది



వ్యభిచారమా మీరు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తిరిగి మీ ముఖం మీదనే నాలుగు వేళ్ళు చూస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం. గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్ర పాలకుల మాటలు నమ్మి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసింది మీరు కాదా కాంగ్రెస్ పార్టీని మోసం చేసినందుకు 2023లో మిమ్మలను ఓడించడం జరిగింది. ఈ రోజున మా ఎమ్మెల్యే పాయం చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారు. పాయం అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ 2023 సంవత్సరంలో 35 వేల మెజారిటీ సాధించడం జరిగింది. నేను సవాల్ చేస్తున్న వచ్చే 2029 ఎలక్షన్ లో మా ఎమ్మెల్యే పాయంని 70 వేల మెజారిటీతో గెలిపించడం జరుగుతుంది. పినపాక నియోజకవర్గం గడ్డ కాంగ్రెస్ అడ్డా గుర్తుంచుకోండి. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్, ఎక్స్ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, తోలెం అర్జున్, మాడె రామనాథం, మాడే పాపారావు, ఎట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఘంటసాల

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** తన గాన మాధుర్యంతో తెలుగు ఖ్యాతిని జాతీయంగా, అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఘంటసాల అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గాన గంధర్వుడు కీర్తి శేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా పాల్వంచ మున్సిపల్ ఆఫీస్ రోడ్ లో ఖాసీం మెగా ఈవెంట్స్, శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఘంటసాల గాన లహరి నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలుగు జాతి జీవించి ఉన్నంత వరకు గుర్తించుకోవలసిన గొప్ప వ్యక్తి ఘంటసాల అని కొనియాడారు. భారతీయులందరు పవిత్రం భావించే భగవద్గీత ను గేయరూపంలో పాడి, అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని కొత్వాల అన్నారు.



అనంతరం కొత్వాల గాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కళాకారులు ఎస్ కే ఖాసీం, ఎస్ కే బాషా, సైదులు నిర్వహించగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, మెలిగ మహేష్, కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, కాపా శ్రీను, డిష్ నాగేశ్వరరావు, బండి నాగరాజు, మహబూబ్, వీరమల్లు గణేష్, గొర్ల మోహన్ రావు, పాకలపాటి రోశయ్యచౌదరి, సాంబయ్య, శ్రీపాద సత్యనారాయణ, గంధం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన దమ్మపేట మార్కెట్ యార్డులో ఆదివారం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా వాసం రాణి , వైస్ చైర్మన్ గా కణితి సత్యనారాయణ , నూతనంగా నియమితులైన డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం చేసారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనవారు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరినీ సమిష్టిగా కలుపుకుపోతూ రైతులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ అధికారి నరేందర్ గారు, దమ్మపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి రాములు నాయక్ , మార్కెట్ కమిటీ సిబ్బంది, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సత్తా చాటిన కొత్తగూడెం విద్యార్థులు

### రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం కి 4 పతకాలు

**కొత్తగూడం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ చాటారు. శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన ఈత పోటీల్లో కొత్తగూడెం నవభారత్ పాఠశాలకు చెందిన కొట్టె సాయి శ్రీ వాత్సవ్ కు బ్యాక్ స్ట్రోక్ 200 మీటర్ల , బ్రెస్ట్ స్ట్రోక్ 200 మీటర్ ల విభాగంలో 2 కాంస్య పతకాలు,బందారి. నాగ చైతన్య బటర్ఫ్లై 200 మీటర్ల విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. సెంట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన చత్రపతి నాథ్ కు బటర్ఫ్లై విభాగంలో 200 మీటర్స్ పోటీలో రజత పతకం సాధించారు. మెడల్స్ సాధించిన



విద్యార్థులను నవభారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వీ.ఎస్ రెడ్డి,సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి,సి ఈ ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ కోచులు హనుమంత రాజు,శామ్యూల్ ,సంధ్య,రాంబాబు సామంత్ లు విద్యార్థులను అభినందించారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఐదవ మహాసభ








### హాజరైన ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదవ మహాసభలు స్థానిక కొత్తగూడెం క్లబ్ ఆదివారం జరిగాయి. ఈ మహాసభలలో జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆ సభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి హాజరైయ్యారు. ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ కొత్తగూడెం క్లబ్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ సర్కిల్ మీదుగా బస్టాండ్ రైల్వే స్టేషన్ పాత డిపో నుండి తిరిగి కొత్తగూడెం క్లబ్ కు చేరుకున్నది.ఈ సందర్భంగా పతాకావిష్కరణలో ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని జి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని టిఎస్ యూటిఎఫ్ సీనియర్ నాయకులు బి జనకిరాములు ఆవిష్కరించారు. టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కే రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నినాదాలతో ఉద్యమ గీతాలతో ప్రాంగణం కళకళలాడింది.

**ప్రారంభ సభ**

టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదవ మహాసభల సందర్భంగా ప్రారంభ సభ జిల్లా అధ్యక్షులు బి కిషోర్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ ప్రారంభ సభలో ముఖ్యఅతిథిలుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి, డీటీఎంఎఫ్ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు , సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య , ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ నూతన విద్య విధానం ఎన్ ఈపి 2020 ని రద్దు చేయాలని నూతన విద్యా విధానం వలన కనీస సౌకర్యాలు లేనీ అంగన్వాడీ కేంద్రాలలో నర్సరీ, రెండు తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దీనివలన ప్రభుత్వ పాఠశాలలో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని నష్టదాయకమైన ఎన్ ఇపి20 20 మార్పులైనా చేయాలి లేదా రద్దయిన చేయాలని కోరారు. తదుపరి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి డి.ఏ లను చెల్లించాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని, 317 జీవో వలన స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. తదుపరి డి సి ఎం ఎస్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు ,సంఘీభావ సందేశాలు అందించారు. ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్, వి వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి లు ఎం వెంకటేశ్వర్లు, ఎం పద్మారాణి, డి తావూరియా, డి శ్రీనివాస్, పి జయ రాజు, రమేష్, గంగాధర్ ,రాము హతిరం, కృష్ణారావు, జిల్లాలోని అన్ని మండలాల ప్రధాన బాధ్యులు, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

### కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు సతీష్ పిలుపు




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 13న చలో అసెంబ్లీ నీ జయప్రదం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు సతీష్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం ఆఫీసులో సమావేశం నాగమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సతీష్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడి కి గురి అవుతున్నారని వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులను పెట్టి చాకిరి చేపిస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈనెల 9 నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కార్మికుల వేతనాల పెంపుదలకై అసెంబ్లీలో మాట్లాడాలని ముఖ్యమంత్రిని ఒప్పించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం రెండు కూడా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమను అవలంబిస్తున్నాయని, కార్మిక శ్రమను దోచుకుంటూ కార్మికుల వేతనా లు పెంచకుండా నిర్లక్ష్యము చేస్తున్నారన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో నెంబర్ 22ను తక్షణమే గెజిట్ చేసి వేతనాలు పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలని, ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని, సింగరేణిలో ఇంకా అమలు కానీ సీఎం పిఎఫ్ ఇతర సౌకర్యాలు అమలు కాని కార్మిక డిపార్ట్మెంట్ లు ఉన్నాయని వాటిని తక్షణమే అమలు చేయాలన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని దశల వారి ఆందోళన పిలుపులో భాగంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై. గోపాలరావు. పి ఎస్ సి డబ్ల్యు యూ బ్రాంచ్ నాయకులు కె నాగమ్మ. కృష్ణ. చంద్రశేఖర్, మల్లేష్ వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ దృఢ సంకల్పంతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు

### ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజల హర్షాతిరేకాలు

### ఓబీసీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** యావత్ తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజానీకం 9 డిసెంబర్ 2009 తేదీని ఏనాటికి మర్చిపోదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఆమె పుట్టినరోజు డిసెంబర్ 9 న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ప్రకటించడంతో తెలంగాణలోని 10 జిల్లాల ప్రజలు సంబరాలు జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.ప్రకటన వెలువడిన నాటి నుంచి సొంత పార్టీలోని వ్యక్తులే వ్యతిరేకించినా,అనేక అడ్డంకులు సృష్టించిన మందమ తిప్పకుండా సోనియాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.రాష్ట్రాన్ని విభజన చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోల్పోతున్నామని తెలిసికూడా ధైర్యం కోల్పోకుండా నిలిచిన వీర వనిత సోనియా గాంధీ అని కొనియాడారు.అబద్ధపు హామీలు,అసత్య ప్రచారాలతో రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీపై విసుగెత్తిన ప్రజలు గత ఏడాది లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు.అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లోని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని,గృహజ్యోతి తో 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తున్నారని, గృహినులకు వంట గ్యాస్ పై అధిక భారం పడకుండా సబ్సిడీ ద్వారా రూ 500 లకే గ్యాస్ సిలిండర్లను మహిళలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ 10లక్షల ఆరోగ్య భీమాను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులకు రూ 21 వేల కోట్ల రుణమాఫీని చేయడం జరిగిందని, రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తూ అదనంగా రూ 500 లు బోనస్ అందిస్తు, విక్రయించిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రానున్న సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాను అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో దేశంలోని ఏ రాష్ట్రంలో నియామకాలు చేపట్టని విధంగా, నిరుద్యోగులైన యువతకు 53 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని తెలిపారు. నిరుపేదల చిరకాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారని, తద్వారా పేదల స్వప్నం నెరవేరుతుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. మహిళలు, రైతులు, యువత సబ్బండ ప్రజలు ఏడాది కాంగ్రెస్ పాలనపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నేడు ప్రజా పాలన విజయోత్సవ సంబరాల ముగింపు వేడుకల సందర్భంగా రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణా తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజల దశాబ్దాల చిరకాల వాంఛ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ దేశ ప్రజల సేవలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అల్లాడి నరసింహారావు ఆకాంక్షించారు.

# గ్యార్మి షరీఫ్ లో పాల్గొన్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు





**కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణంలోని జామియా మజీద్ లో గ్యార్మి షరీఫ్ కార్యక్రమంలో మాజీ మంత్రి, కొత్తగూడెం అభివృద్ధి ప్రదాత వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవుని ఆశీస్సులు పొంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. కులమతాలకు అతీతంగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలన్నారు.ఏ ఎస్ జె కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ జె కమిటీ చైర్మన్ ఎంఎ . రజాక్, ఏ ఎస్ జె కమిటీ అధ్యక్షులు కరీం, కమిటీ సభ్యులు అన్వర్ పాషా, సాదిక్ పాషా, యాకుబ్ ఖాద్రి, గౌస్ మై నుద్దీన్, హుస్సేన్ ఖాన్, కో ఆప్షన్ యాకుబు, షమీవుద్దీన్, రఫీ వుద్దీన్, అకత్తర్ పాషా,ఎంఏ సవిర్, ఎంఏ . రెహమాన్, షఫీ, 22వ వార్డు యాకుబ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే జారే, నాగా సీతారాములు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన వాసం రాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసం శ్రీను దంపతులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అనేక సంవత్సరాల పాటు కృషి చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసం శ్రీనును అధిష్టానం గుర్తించి ఆయన కుటుంబ సభ్యులకు పదవి ఇవ్వడం నిదర్శనమని,కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, మొగలపు చెన్నకేశవరావు, పేటేటి నరసింహారావు, సత్యప్రసాద్, బత్తుల అంజి, భోజ్య నాయక్, సత్యనారాయణ చౌదరి, హరిబాబు యాదవ్, పర్వతనేని ప్రసాద్, జోనబోయిన శ్రీనివాసరావు, గోపిశాస్త్రి, ముళ్లపుడి వెంకటేశ్వరరావు, కందుల వెంకటేశ్వరావు,రాంబాబు యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకులు సాయిల నర్సి, బోర్ర సురేష్, ఫజల్, భవాని యాదవ్, చిన్నంశెట్టి చిట్టిబాబు, యుగంధర్, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులను సన్మానించిన వాడే వీరాస్వామి



**దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్) –** దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడ్డ వాసం .రాణి శ్రీను లకు అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ రాజకీయ నాయకులు వాడే వీరాస్వామి సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వాడే.వీరాస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధేయతకు, సేవలు గుర్తించి పట్టం కట్టిందని ఈ పదవీ కి వన్నె తీసుకొని రావాలని, ఈ పదవీ ద్వారా మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరినేని.వెంకయ్య , కందుల సుబ్బారావు, అడపా.పోలారావు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియాగాంధీ కృషి మరువలేనిది

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ అధినేత్రి,రాజ్యసభ సభ్యులు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాని నెరవేర్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశం మేరకు ఘనంగా నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతిని ధులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంగిలాల్ నాయక్ కోరారు.



## అయ్యప్ప భజనలతో హోరెత్తుతున్న పాల్వంచ



### భారీగా శబరిమలకు తరలుతున్న భక్తులు

**పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)–** కార్తీకమాసంలో అయ్య ప్ప స్వామి మాల ధరించి శబరిమలకు తరలి వెళ్లడం అయ్యప్ప భక్తుల ఆచారం. ప్రతిరోజు తెల్లవారుజామునే లేచి చన్నీటి స్నానం చేసి అయ్యప్ప పీఠానికి పూజలు చేసి అయ్యప్ప ఆలయానికి వెళ్లి హారతి తీసుకొని నైవేద్యం స్వీకరించటం ఆనవాయితీ.ప్రతిరోజు మాల స్వీకరించిన 41 రోజులు ఒక్కపూట భోజనం, ఒక పూట అల్పాహారం, నల్లని దుస్తులు ధరించడం, పాదరక్షలు త్యజించి కటిక నేలపైన మిశ్ర మించడం ఆచారం. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో రాష్ట్ర స్థా యిలో గుర్తింపు పొందిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం 5వేల మంది భక్తులు మాల ధారణ తో దీక్షలు తీసుకుంటారు. 41 రోజులపాటు స్వామివారి సేవలో నే తరించటం, అసత్యానికి దూరంగా ఉం డటం, ప్రతిరోజు దేవాలయాలు సందర్శిం చడం,తరచూ జరిగే భజనల్లో పాల్గొంటూ అయ్యప్ప మాలదారులు ఎంతో నిష్టగా ఉం టారు. ఈ నేపథ్యంలోనే పాల్వంచ పట్టణం మండలాల పరిధిలో సుమారు 10 వేల మం ది అయ్యప్ప స్వామి, షిరిడి సాయి బాబా, భవాని, శివ స్వాముల మాలలు ధరించారు. దీంతో పలు చోట్ల జరిగే భజనాలతో పట్టణం మార్మోగుతోంది. అయ్యప్ప స్వామి భజనల సంద ర్భంగా అయ్యప్ప మాలధారుల కు భిక్ష ,సద్ది ఏర్పాటు చేస్తున్నా రు. పట్టణంలోని రుక్మిణి రాధాకృ ష్ణ ఆలయం,శాస్త్రి రోడ్డు లోని శాస్త్రి విగ్రహం వద్ద, అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో, చింతలచెరువు కట్టపై ఉన్న ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగ ణం, మండలంలోని బసవతారక కాలనీ హనుమాన్ మండపంలో పెద్ద ఎత్తున భజనలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చి భజన ప్రాంతాల్లో ప్రసాదాలు స్వీకరిస్తున్నా రు. అయ్యప్ప స్వామి మాల స్వీకరించి 41 రోజులు పూర్తి చేసుకు న్న భక్తులు ఇరుముడులతో అయ్యప్ప కొలువైఉన్న కేరళలోని శ బరిమలలో గల అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళుతు న్నారు, పట్టణం,మండలాల్లో ఎ క్కడ చూసినా మాలలు ధరించిన భక్తులే దర్శనమిస్తున్నారు. దీంతో భక్తులు స్వాములకు భోజనాలు, అల్పాహారం అందిస్తూ తరిస్తున్నారు.





## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్



**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో అమ్మవారిని ఆదివారం తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఈ. శ్రీధర్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పూర్ణకుంభంతో స్వాగతం వలికారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు,అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు. దేవాలయ ఆవరణలో



నిర్మాణంలో కల శ్రీ శివాలయం, అన్నదానసత్రం, కమ్యూనిటీహాల్ నిర్మాణపనులను వరిశీలించారు.

### పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించారు.

## యువజన కాంగ్రెస్ నాయకుడు గట్టిగుండ్ల విజయం అభినందించిన

### -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి భార్య అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని
### -నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిన
### -యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు విజయ్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నాచేపల్లి గ్రామానికి చెందిన గట్టిగుండ్ల విజయ్ పాలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని వారి క్యాంప్ ఆఫీసులో కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఆమె విజయ్ ను శాలువా కప్పి సత్కరించారు... అభినందించారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని మాట్లాడుతూ...పార్టీ గౌరవించి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ నడవాలని అన్నారు. యువజన కాంగ్రెస్ లో యువకులకు పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ నడిపించాలని అన్నారు.ప్రతి యువకుడు పార్టీకి సైనికుడి ల పనిచేయాలని,యువకుల సేవ పార్టీకి చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం దిశగా అడుగులు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



సబ్బండ వర్గాలు ఉద్యమించి తెచ్చుకున్న తెలంగాణ మొదటి పదేండ్ల బీఆర్ఎస్ గడీల పాలనలో ఆగమైపోయింది. అధికారం ఫామ్‌హౌస్‌కే పరిమితమై రాష్ట్ర ప్రగతి దారితప్పగా, ఇప్పుడు ఏడాది కాంగ్రెస్ పాలనలో పట్టాలెక్కి పురోగతిలో సాగుతోంది. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఉద్యమించి, రాష్ట్రం సాధించుకున్న తెలంగాణ సమాజం సొంత పాలకుల చేతిలోనే దగా పడింది. సెంటిమెంట్?తో రెండు విడతలు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కపట నాటకాలను పసిగట్టిన ప్రజలు మూడోమారు బీఆర్ఎస్?కు మరో అవకాశం ఇవ్వకుండా ఆయన ఆటలకు ముగింపు పలికారు. మాటకు కట్టుబడి ఇచ్చింది సోనియా గాంధీ అని విశ్వసించి యావత్ తెలంగాణ సమాజం అధికారాన్ని కాంగ్రెస్‌కు కట్టబెట్టిందిప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తున్న కాంగ్రెస్ 'ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు' జరుపుకుంటుంటే 'ఏమి చేశారని..? ఈ విజయోత్సవాలు' అంటూ ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఈ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి -సంక్షేమ పనులు, కార్యక్రమాలే సరైన సమాధానమని గర్వంగా మేం చెప్పగలుగుతున్నాం.

**అధికారంలోకి వచ్చినరెండో రోజే మహాలక్ష్మి పథకం**

బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్తమైన నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపడానికి ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ వాటిలో చాలామటుకు అమలు పరుస్తూ, మిగిలిన వాటిని కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తోంది. అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసింది . తద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేసిన కాంగ్రెస్ 'మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం' అని నిరూపించుకుంది. మహాలక్ష్మిలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందజేయడంతోపాటు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాలకు, పారిశ్రామి కవేత్తల కు రుణాలు అందజేసి కనీసం లక్ష మంది మహిళా కోటీశ్వరు లను సృష్టించాలని కాంగ్రెస్ కంకణం కట్టుకుంది. పేదలకు ఆరోగ్యం అందుబాటులో ఉండేలా రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ.10 లక్షల యూనివర్సల్ హెల్త్ కేర్?ను కాంగ్రెస్ అందుబాటులోకి తెచ్చింది.

**పాలనలో తెలంగాణ స్ఫూర్తి**

రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమైన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణతోపాటు రాష్ట్ర గౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేలా చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ స్ఫూర్తిని, ఐక్యతను చాటేలా రూపొందిం చిన తెలంగాణ గీతానికి పెద్ద పీట వేసింది. కాంగ్రెస్ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే మార్గదర్శకంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ొంవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తో సహా రాష్ట్ర మంత్రులందరూ, కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయి కార్యకర్తలు మొదలుకొని కీలక నేతలందరూ బీఆర్ఎస్ పాలనలో పదేండ్లు వెనుకబాటుకు గురైన తెలంగాణ పునరాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. జనం కోరిన 'ఇందిరమ్మ రాజ్యం' దిశగా కాంగ్రెస్? ప్రభుత్వం పురోగమిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని విశ్వసిస్తున్నాం.

**కులగణనతో దేశానికి ఆదర్శం**

రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచింది తెలంగాణ. దీంతో జనాభా ప్రాతిపదికన ఆయా సామాజికవర్గాలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకునేందుకు భూమికను సిద్ధం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం అత్యున్నత స్థాయిలో రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర మంత్రివర్గంలోనే కాకుండా పలు రాజ్యాంగ, చట్టబద్ధ సంస్థల్లో, ఇతర నామినేట్ పోస్టుల్లో బడుగు, బలహీన వర్గాలకు తగు ప్రాధాన్యతనిస్తోంది కాంగ్రెస్ సర్కార్. పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పంథాలో నడుస్తోంది. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజావాణిలో నేరుగా అందుకున్న వినతుల్ని పరిశీలించి, ప్రజా సమస్యలను ప్రభుత్వం ఇప్పటికే పరిష్కరించింది. మిగతా వాటిపై ప్రక్రియ కొనసాగుతోంది.అని మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ సూర్యతో ముఖాముఖిలో వివరించారు

## నిరుపేద విద్యార్థినికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం నగరానికి చెందిన నిరుపేద విద్యార్థిని హర్షిణి కి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ఆర్థిక చేయూతగా నిలిచింది.ఆదివారం ఖమ్మం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో పెన్షనర్ల సదస్సు లో బి.ఈ.డి ద్వితీయసంవత్సరం చదువుతున్న హర్షిణి కి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి యం వి నరసింగరావు చేతులమీదుగా ఇరవైవేల రూపాయల చెక్కు, జ్ఞాపికను ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య అందజేశారు.క్రమశిక్షణ, సమయపాలన తో మంచిగా చదివి ఉన్నతమైన స్థానం సాధించి ప్రయోజకురాలై సమాజానికి చేయూతనివ్వాలని రాజేంద్రబాబు హితవు పలికారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనుదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామమనోహర్, కుర్రసుధీర్ బాబు, కన్నెకంటి కృష్ణమూర్తి, దేశ్ పాండే, రాయల రవికుమార్, విద్యార్థిని తల్లి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన

### - త్వరలో పోరాట కార్యాచరణ
### - పెన్షనర్ల సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు






**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల -సమస్యల పరిష్కారం పట్ల నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పెన్షనర్ల సదస్సు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించి నాలుగు విడతల డిఏ పెండింగ్ లో ఉందని సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు నగదు రహిత వైద్యం గురించి పదే పదే చెబుతున్నప్పటికీ అమలు కావడం లేదని, వృద్ధాప్యంలో అనారోగ్య పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నగదు రహిత వైద్యం అందక పెన్షనర్లు తీవ్ర -ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్రబాబు తెలిపారు. తక్షణం పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేవిధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇటీవల కాలంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షనర్ల బెన్ఫిట్స్ అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మార్చిలో పదవి విరమణ పొందిన వారికి సైతం ఇప్పటి -వరకు బెన్ఫిట్సన్స్ ను ప్రభుత్వం అందించడం లేదని పదవి విరమణ పొందిన వెంటనే ఆర్థిక ఇతర విషయాలను అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిఆర్సి అమలులో సైతం జాప్యం జరుగుతుందని ప్రస్తుత ముఖ్యమంత్రి పిఆర్సిపై ఇచ్చిన హామీని నిలబెట్టుకునేవిధంగా సత్వరం ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. పై డిమాండ్ల సాధనకు తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో త్వరలో ఆందోళనబాట పడతామని ఇందుకు తగిన కార్యాచరణ రూపొందించుకున్నట్లు తెలిపారు. ఇతర సంఘాలను కలుపుకుని జేఏసిగా ఏర్పడడం జరిగిందని ఉమ్మడి ఎజెండాతో జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాడుతుందన్నారు. ఈ సదస్సులో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, సీనియర్ ఉపాధ్యక్షులు వి. రాంమనోహర్, దేశ్ పాండే, వి. -మనోహర్రాజు, నాగిరెడ్డి తదితరులు ప్రసంగించగా కొల్లికొండ శరత్ బాబు సభకు స్వాగతం పలికిన ఈ సమావేశంలో కె. -సుధీర్ బాబు యాదయ్య, అంజయ్య, సూర్యనారాయణ, ఆళ్ల రామారావు, నర్సయ్య, కె. కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, రవికుమార్, -భాస్కరాచారి, శరత్బాబు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముందు మహాత్మగాంధీ, బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.




ఖమ్మం మమత మెడికల్ కాలేజి ఆడిటోరియంలో జరిగిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, సంతాప సభలో పాల్గొన్న జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు కార్పొరేటర్ తోట రామారావు ఈ కార్యక్రమంలో మాజీ సి.పి.ఐ కమ్యూనిస్టు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాచర్ల శ్రీనివాస్ నాల్గవ వర్ధంతి..

## -ఎర్ర జెండాకు త్రికరణ శుద్ధిగా సహాయపడిన వ్యక్తి..రాచర్ల శ్రీనివాస్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)మండల పరిధిలోని చీమలపాహాడు గ్రామంలో సిపిఎం పార్టీకి,ఎర్ర జెండాకు, కళాకారుడుగా,నాయకుడిగా, ప్రజా సమస్యలపై ప్రజలను పోరాటంలోకి తేవడంలో, ప్రజలను చైతన్య పరచడంలో,సమస్యలపై కదిలించ డంలో తన జీవితాంతం కృషిచేసిన మంచి మనిషి రాచర్ల శ్రీనివాస్ అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి నరేంద్ర కొనియాడారు.రాచర్ల శ్రీనివాస్ నాలుగో వర్ధంతి సభ పార్టీ చీములపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవి అధ్యక్షతన జరగగా కే నరేంద్ర మాట్లాడుతూ..చీమలపాడు ఏరియాలో సిపిఎం పార్టీ నిర్మించడంలో,సిపిఎం పార్టీ ఎదుగు దలలో ఎంతో కీలక పాత్ర పోషించిన రాచర్ల జయరామయ్య కొడుకుగా,రాచర్ల శేఖరం తమ్ముడిగా వారి ఆశయాల సాధన కు వారసుడుగా రాచర్ల శ్రీనివాస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించి పోరాడటమే కాకుండా,కళాకారుడుగా పాటలు,డప్పు,నాటికలు వేయించడంలో కళాకారులను కూడగట్టి ప్రదర్శనలు ఇవ్వడం ప్రజలను చైతన్య పరచడం నిత్య కృత్యంగా చేశారని రాచర్ల శ్రీనివాసు లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను కులాలుగా మతాలుగా జాతులుగా చీల్చి వైశాల్యాలు సృష్టిస్తున్న కేంద్ర పాలకుల నుండి ప్రజల్ని రక్షించడానికి కళలు ఎంతో ముఖ్యమని అలాంటి ప్రజానాట్యమండలి కి కీలక వ్యక్తిగా రాచర్ల శ్రీనివాస్ ఉంటే ప్రజలకు ఉపయోగపడే వారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు జరపలేదని పెన్షన్ల పెంపు, పేద మహిళలకు నెలకు 2500, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు,రైతు భరోస,గుడిసె వాసులకు ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000, ఇలాంటి అనేక హామీలు ఇంకా మిగిలే ఉన్నాయని పైగా లగచర్లలో భూములు గుంజుకోవడం, కార్మికులకు ఇచ్చిన హామీలను అడిగితే నిర్బంధాలు విధించడం వంటివి గత ప్రభుత్వం మాదిరిగే రేవంత్ ప్రభుత్వం ఉన్నదని వీటికి వ్యతిరేకంగా పోరాడటమే రాచర్ల శ్రీనివాస్ కి ఇచ్చే నిజమైన నివాళి అని అందుకు కార్యకర్తలు ప్రజలు చైతన్య పరిస్థితి పోరాటాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. రాచర్ల శ్రీనివాస్ స్తూపం ముందు జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య జండా ఆవిష్కరించగా,పార్టీ సీనియర్ నాయకులు మన్యం బ్రహ్మయ్య, రాజబంటి పుల్లయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు వల్ల బోయిన కొండలు రావు, అజ్మీర శోభన్, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్,షేర్ లలిత, షేర్ వెంకన్న, బాధావత్ చుకున, ధరావత్ రాంబాబు,రాచర్ల రణధీర్,రాచర్ల నాగమణి, సురభి నరేష్, ఎస్ కే సైదులు, భారత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీటి గతి ఇంతేనా?..

**-పాడైపోతున్నా...పట్టదా?**

**-ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పు పడుతున్న వైనం**

**-సకాలంలో వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం**





**వైరా టౌన్(సూర్య న్యూస్):- డిసెంబర్ 08**

మండల వ్యాప్తంగా పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు పోలీస్ స్టేషన్,ఎక్సైజ్ శాఖ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి మగ్గుతు న్నాయి.పలు కేసుల్లో పోలీసులు అధికారులు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇలా స్వాధీనం చేసుకున్న బైకులు ఆటోలు లారీలు తదితర వాహనాలు సంవత్సరాల తరబడి ఆయా కార్యాలయాల్లో ఉంటున్నాయి.వాహనాలను ఎలా విడిపించుకోవాలో యజమానులకు తెలియకవాటిని వదిలేసుకుంటున్నారు.దీంతో వాపనాల తుప్పు పట్టి శిధిలావస్థకు చేరుకుంటున్నాయి.గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా వేలం నిర్వహించకపోవడంతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గిపోతుంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు వేలం నిర్వహించిప్రభుత్వానికిఆదాయంసమకూర్చాలని పలువురు కోరుతున్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పొంగులేటి కార్యాలయ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి





**కూసుమంచి-సూర్య మేజర్ న్యూస్**

కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో మకుట వెంచర్ ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా పాలేరు నియోజక వర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఓ దశదిన కర్మలో పాల్గొన్నారు.

# సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా వై. విక్రమ్

## - పార్టీలో నియోజకవర్గం డివిజన్ కమిటీలు పునరుద్ధరణ






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ స్కూల్ లో సీపీఎం ఖమ్మం డివిజన్ మహాసభ ఘనంగా జరిగింది. ఏకగ్రీవంగా మహాసభల్లో విక్రమ్ ఎన్నికయ్యారు.ఖమ్మం నియోజకవర్గం రాజకీయాల్లో జిల్లా పార్టీ సూచనలు మేరకు తనదైన శైలిలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారు.పాఠశాల స్థాయిలోనే విద్యార్థి సమస్యలపై పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ ను వేదికగా చేసుకున్నారు. ఇంటర్మీడియట్ ఖమ్మంలోని సిద్ధారెడ్డి కాలేజీలో చేరి ఇక్కడ ఎస్ఎఫ్ఐ కి కళాశాల ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. తర్వాత ఖమ్మం టౌన్ ఎస్.ఎఫ్. ఐ ఉపాధ్యక్షుడుగా పని చేశారు. నిత్యం విద్యార్థులతో మమేకమవుతూ విద్యారంగ సమస్యలపై పోరాడేవారు. 2000 సంవత్సరంలో సిపిఎం పార్టీ సభ్యునిగా సభ్యత్వం తీసుకున్న విక్రమ్, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలనే మార్గంగా ఎంచుకున్నారు.2002 సంవత్సరంలోనే ఈయనపై రౌడీషీట్ ఓపెన్ చేసి ఆనాడు ప్రభుత్వం నిర్బంధాలకు గురిచేసింది. 2002 నుంచి డివైఎఫ్ఐ టౌన్ అధ్యక్షుడుగా, టౌన్ కార్యదర్శిగా పనిచేశారు. ఈ సమయంలో పేదలకు ఇళ్లస్థలాల కోసం ఖమ్మం నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆమరణ నిరాహార దీక్షలో నాయకులు యర్రా శ్రీకాంత్ తో పాటు , డి.వై.ఎఫ్. ఐ.ఖమ్మం టౌన్ కార్యదర్శిగా వున్న విక్రమ్ సైతం పాల్గొని దీక్ష చేశారు. పార్టీ నిర్ణయం మేరకు 2005 సంవత్సరంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాటి నుండి 10 ఏళ్ల పాటు ఆ బాధ్యతల్లో కొనసాగుతూ నగరంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో 2000లో జరిగిన విద్యుత్ ఉద్యమం జిల్లా సిపిఎం పార్టీకి ఎప్పటికీ మరువలేనిది. ఆనాడు ఎస్ ఎఫ్. ఐ నాయకుడిగా వున్న విక్రమ్ విక్రమ్ విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు .మయూరి సెంటర్ లో జరిగిన లాఠీఛార్జ్ లో గాయపడ్డాడు.వరంగల్ జైలుకు వెళ్లి వచ్చారు. 2014 సంవత్సరంలో జరిగిన భూ పోరాటంలో పాల్గొన్న విక్రమ్ రెండుసార్లు జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా పార్టీ బాధ్యతలు చూస్తున్నారు.బిజెపి, అనుబంధ సంఘాలు ప్రజల ఆహారపు అలవాట్లపై సాగిస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా 2014లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో పెద్దకూర పండగ నిర్వహించారు. దీనిలో విక్రమ్ కీలకంగా వ్యవహరించడంతో, ఆగ్రహంతో ఆనాడు బిజెపి శ్రేణులు విక్రమ్ స్వగ్రామం రావినూతలలోని ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించాయి. గత ప్రభుత్వంలో అనేక ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు అక్రమ కేసులు మొత్తం 14 కేసులు విక్రమ్ పై పోలీసులు నమోదు చేశారు. ఖమ్మం కొత్త బస్టాండ్ నిర్మాణంలో, పాత బస్టాండ్ ను తిరిగి ఓపెన్ చేయడంలోనూ అనేక పోరాటాలు చేశారు. కొత్త బస్టాండ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై చేసిన పోరాటాలు చేశారు.సోషల్ మీడియా వేదికగా విక్రమ్ సంధించే ప్రశ్నలు నేటి రాజకీయ వ్యవస్థ పై ప్రజలను ఆలోచింపచేస్తున్నాయి.పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వారియర్ లా పార్టీ కోసం పని చేస్తున్నాడు. నేటి యువతను సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులను చేసే విధంగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగిస్తున్నారు.2002లోనే ఖమ్మం నగరంలో మంతెన సత్యనారాయణరాజుతో ప్రజలకు ప్రకృతి ఆహారపు అలవాట్లపై చైతన్య కార్యక్రమాలు డి.వై.ఎఫ్. ఐ ఆధ్వర్యంలో నిర్వహించేవాడు. నాలుగేళ్లపాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. 2003 వ సంవత్సరంలో చేగువేరా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు 2004 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ క్రీడలు ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించారు.2017 నుండి బోడెపుడి విజ్ఞాన కేంద్రంతో కలిసి సిపిఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి శనివారం మెడికల్ క్యాంపును నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. బిపి, షుగర్ పేషెంట్లకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకి అందిస్తూ పేద మధ్యతరగతి వందలాది కుటుంబాలకు ఈ క్యాంపు ఉపయోగపడుతుంది . ఈ మెడికల్ క్యాంపులో ప్రతినెల సుమారు 700 మంది వైద్య సేవలను పొందుతున్నారు. బీపీ, షుగర్ మాత్రమే కాకుండా ప్రతినెల ఖమ్మం లోని ప్రముఖ హాస్పిటల్ వైద్యుల సహాయంతో ఇతర వైద్య సేవలు అందిస్తూ ఖరీదైన వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశారు.

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుల ుగా వుంటా నేడు ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ మరింతగా పెరగటానికి కృషి చేస్తానని తెలిపారు. ఖమ్మం మాజీ ఎం.ఎల్. ఏ తమ్మినేని వీరభద్రం, నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ సూచనలు మేరకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అధిక స్థానాల్లో గెలవడానికి తగిన ప్రణాళిక రూపొందిస్తామని ఈ సందర్భంగా వై విక్రమ్ పేర్కొన్నారు.

# కామ్రేడ్ విక్రమ్ కీలక పదవి



**– ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా నియామకం**

**–తమ్మినేని సమక్షంలో ప్రకటించిన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా**

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**




సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ స్కూల్ లో సీపీఎం ఖమ్మం డివిజన్ మహాసభ ఘనంగా జరిగింది. ఏకగ్రీవంగా మహాసభల్లో ఆయన ఎన్నికయ్యారు. ఖమ్మం నియోజకవర్గం రాజకీయాల్లో జిల్లా పార్టీ సూచనలు మేరకు తనదైన శైలిలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థి సమస్యలపై పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ ను వేదికగా చేసుకున్నారు. ఇంటర్మీడియట్ ఖమ్మంలోని సిద్ధారెడ్డి కాలేజీలో చేరి ఇక్కడ ఎస్ఎఫ్ఐ కి కళాశాల ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. తర్వాత ఖమ్మం టౌన్ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడుగా పని చేశారు నిత్యం విద్యార్థులతో మమేకమవుతూ విద్యారంగ సమస్యలపై పోరాడేవారు. 2000 సంవత్సరంలో సిపిఎం పార్టీ సభ్యునిగా సభ్యత్వం తీసుకున్న విక్రమ్, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలనే మార్గంగా ఎంచుకున్నారు. 2002 సంవత్సరంలోనే ఈయనపై రౌడీషీట్ ఓపెన్ చేసి ఆనాడు ప్రభుత్వం నిర్బంధాలకు గురిచేసింది. 2002 నుంచి డివైఎఫ్ఐ టౌన్ అధ్యక్షుడుగా, టౌన్ కార్యదర్శిగా పనిచేశారు. ఈ సమయంలో పేదలకు ఇళ్లస్థలాల కోసం ఖమ్మం నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆమరణ నిరాహార దీక్షలో నాయకులు యర్రా శ్రీకాంత్ తో పాటు , డివైఎఫ్ఐ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా వున్న విక్రమ్ సైతం పాల్గొని దీక్ష చేశారు. పార్టీ నిర్ణయం మేరకు 2005 సంవత్సరంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాటి నుండి 10 ఏళ్ల పాటు ఆ బాధ్యతల్లో కొనసాగుతూ నగరంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో 2000లో జరిగిన విద్యుత్ ఉద్యమం జిల్లా సిపిఎం పార్టీకి ఎప్పటికీ మరువలేనిది. ఆనాడు ఎస్ఎఫ్ఐ నాయకుడిగా వున్న విక్రమ్ విక్రమ్ విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు .మయూరి సెంటర్ లో జరిగిన లాఠీఛార్జ్ లో గాయపడ్డాడు. వరంగల్ జైలుకు వెళ్లి వచ్చారు. 2014 సంవత్సరంలో జరిగిన భూ పోరాటంలో పాల్గొన్న విక్రమ్ రెండుసార్లు జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా పార్టీ బాధ్యతలు చూస్తున్నారు. బిజెపి, అనుబంధ సంఘాలు ప్రజల ఆహారపు అలవాట్లపై సాగిస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా 2014లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో పెద్దకూర పండగ నిర్వహించారు. దీనిలో విక్రమ్ కీలకంగా వ్యవహరించడంతో, ఆగ్రహంతో ఆనాడు బిజెపి శ్రేణులు విక్రమ్ స్వగ్రామం రావినూతలలోని ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించాయి. గత ప్రభుత్వంలో అనేక ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు అక్రమ కేసులు మొత్తం 14 కేసులు విక్రమ్ పై పోలీసులు నమోదు చేశారు. ఖమ్మం కొత్త బస్టాండ్ నిర్మాణంలో, పాత బస్టాండ్ ను తిరిగి ఓపెన్ చేయడంలోనూ అనేక పోరాటాలు చేశారు. కొత్త బస్టాండ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై చేసిన పోరాటాలు చేశారు. సోషల్ మీడియా వేదికగా విక్రమ్ సంధించే ప్రశ్నలు నేటి రాజకీయ వ్యవస్థ పై ప్రజలను ఆలోచింపచేస్తున్నాయి. పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వారియర్ లా పార్టీ కోసం పని చేస్తున్నాడు. నేటి యువతను సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులను చేసే విధంగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగిస్తున్నారు. 2002లోనే ఖమ్మం నగరంలో మంతెన సత్యనారాయణరాజుతో ప్రజలకు ప్రకృతి ఆహారపు అలవాట్లపై చైతన్య కార్యక్రమాలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించేవాడు. నాలుగేళ్లపాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. 2003 వ సంవత్సరంలో చేగువేరా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు 2004 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ క్రీడలు ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించారు. 2017 నుండి బోడెపుడి విజ్ఞాన కేంద్రంతో కలిసి సిపిఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి శనివారం మెడికల్ క్యాంపును నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. బిపి, షుగర్ పేషెంట్లకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకి అందిస్తూ పేద మధ్యతరగతి వందలాది కుటుంబాలకు ఈ క్యాంపు ఉపయోగపడుతుంది . ఈ మెడికల్ క్యాంపులో ప్రతినెల సుమారు 700 మంది వైద్య సేవలను పొందుతున్నారు. బీపీ, షుగర్ మాత్రమే కాకుండా ప్రతినెల ఖమ్మం లోని ప్రముఖ హాస్పిటల్ వైద్యుల సహాయంతో ఇతర వైద్య సేవలు అందిస్తూ ఖరీదైన వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా వుంటా నేడు ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ మరింతగా పెరగటానికి కృషి చేస్తానని తెలిపారు. ఖమ్మం మాజీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం, నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ సూచనలు మేరకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అధిక స్థానాల్లో గెలవడానికి తగిన ప్రణాళిక రూపొందిస్తామని ఈ సందర్భంగా వై విక్రమ్ తెలిపారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**–మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )**



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. చుంచుపల్లి మండలం పెనగ డపలో ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో హాజరైన వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అంచెలంచలుగా చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నుంచి 25 రోజులలోనే రెండు లక్షల లోపు అప్పు ఉన్న 22,22,067 మంది రైతులకు రూ. 18 వేల కోట్లు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసి 21 వేల కోట్లు రైతులకు చెల్లించిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల్లో సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చాం దానిని అమలు చేస్తున్నామని, వారం లోపల రైతులు అకౌంట్లో ఆ డబ్బులను వేసామన్నారు. ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరం కూడా ఎండకుండా పంటలకు నీరు అందించామని అన్నారు. పదివేల కోట్లు చెల్లించి సీతారామ ప్రాజెక్టు మిగతా నీటిపారుదల ప్రాజెక్టులను నిధుల దుబారా లేకుండా బాధ్యతతో సకాలంలో పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. గతంలో కంటే పంటల విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా రూ. 10440 కోట్లు చెల్లించామని, గతంలో గిటుబాటు ధర కల్పించడం లేదని ధర్నాలు చేసిన రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుతావ్వనిదని, కల్లాల మీద ప్రాణాలు వదిలిన రైతులను గత ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వేదికపై సన్న వడ్లకు లక్షా 19వేలు పొందిన కట్టా సాంబశివరావు, 62 వేలు బోనస్ పొందిన ముగితే కరుణాకర్ మాట్లాడుతు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే తమకు బోనస్ వచ్చిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, మాజీ సర్పంచ్ లు కళావతి, జగదాంబ, పెనగడప నాగరాజు, పేపర్ల దుర్గారావు, మాలోత్ లక్ష్మణ్, కట్టా సంతోష్, కోరం కృష్ణ, నసీరుద్దీన్, మన్నే శ్రీనివాస్, ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీను, మన్నెం వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కట్టా వెంకయ్య, గో రె బాబు, అల్లి వినయ్, అజ్గర్, జలీల్, లడ్డా , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమం

**–విద్యతోనే కులం అభివృద్ధి. –గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఖమ్మం పట్టణంలోని ఆదివారం మంచి కంటి భవన్లో గోపా జిల్లా అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ ఉద్యోగ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌడ అఫీషియల్స్ & ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఇటీవల నూతనంగా ఉద్యోగాలు సాధించిన గౌడ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతూ... గీత కార్మిక కుటుంబాలలో పుట్టి సుమారు 60 మంది ఉద్యోగాలు పొందడం అభినందనీయమని, విద్యతోనే కులం అభివృద్ధి చెందుతుందని కావున గౌడ విద్యార్థులు, విద్యార్థినీలు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించలని ఆయన అభిప్రాయపడ్డారు. గౌడ ఉద్యోగులకు ఎల్లప్పుడు గోపా సంఘం సహాయ సహకారాలు అందించడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు అనంతరం మరో అతిధి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న గౌడులందరినీ ఏకతాటిపై వచ్చేందుకు కృషి చేస్తానని, త్వరలోనే గౌడ విద్యార్థుల సౌకర్యార్థం ఖమ్మం పట్టణంలో గౌడ హాస్టల్ నిర్మించడానికి కృషి చేస్తానని , గోపా భవనం ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల ఉద్యోగం పొందిన గౌడ ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రాబోవు కాలంలో మరిన్ని ఉద్యోగాలు పొందేందుకు గౌడ విద్యార్థుల సౌకర్యార్థం కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన 60 మంది ఉద్యోగస్తులకు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి క్యాష్ అవార్డుల ప్రధానం ఖమ్మం గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువా మెమొంటో లతో ఘనంగా సత్కరించారు ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ వి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, మధుసూదన్ గౌడ్, జాయింట్ కలెక్టర్ పర్శ రాంబాబు గౌడ్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గౌడ జేఏసీ రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావుగౌడ్, డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ ,డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.